ప్రజాశక్తి

గురువారం 2 మే 2024 పేజీలు 8



విజయనగరం



పార్వతీపురం మన్యం

కార్మిక ద్రోహి మోడీని ఓడించండి



జెండా వందనం చేస్తున్న అంగన్వాడీ యూనియన్ నాయకులు సుబ్బరావమ్మ, సిపిఎం నాయకులు రమణ, తదితరులు

- మేడే వేడుకల్లో సిఐటియు నాయకులు
- పలు ప్రాంతాల్లో అరుణ పతాకావిష్కరణ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

కార్మికుల పోరాట దీక్షా దినం మేడే స్ఫూర్తితో కార్మికవర్గ ద్రోహి బిజెపి ప్రభుత్వాన్ని, అందుకు సహకరిస్తున్న రాష్ట్రంలోని టిడిపి, జనసేన, టిడిపిలను ఎన్నికల్లో ఓడించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్, నగర ఉపాధ్యక్షులు రెడ్డి శంకరరావు, అధ్యక్ష కార్యదర్శులు ఎ.జగన్మోహన్‌రావు, బి. రమణ, జిల్లా కార్యదర్శి యుఎస్ రవికుమార్ పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా బుధవారం నగరంలో కోట జంక్షన్‌వద్ద సిఐటియు జెండాను నాయకులు రెడ్డి శంకరరావు ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి కార్మికులకు కనీస వేతనాలు, 8గంటలు పని దినాలు అమలు జరగకుండా, కార్మిక సంఘాలు పెట్టకుండా కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తుందన్నారు. అన్ని రకాల నిత్యావసర ధరలు పెంచి పేదలు,సామాన్యులు బతకలేని పాలన సాగిస్తున్నారని (మిగతా..3లో)



శృంగవరపుకోటలో జెండా ఎగురవేస్తున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని

మేడే స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ

ప్రజాశక్తి-గుమ్మలక్ష్మీపురం

మే డే స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకొని శ్రామిక దోపిడీ ప్రభుత్వాలను ఓడించే దిశగా కార్మికులంతా ఐక్యం కావాలని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా గుమ్మలక్ష్మీపురంలో ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో మేడే జెండాను సిపిఎం సీనియర్ నాయకులు మండంగి రమణ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చికాగో నగరంలో కార్మికుల హక్కుల కోసం చేసిన పోరాట ఫలితంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శ్రామికుల శ్రమ దోపిడీని దోచుకోవడమే పరమావధిక పాలన సాగిస్తుందని విమర్శించారు. 8 గంటల పని సమయాన్ని 12 గంటలు చేసే దిశగా మోడీ ప్రభుత్వం చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. గిరిజనులకు రాజ్యాంగం కేటాయించిన హక్కులు, చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేసి పాలన సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో మేడే స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోలక అవినాష్, పువ్వల మోహనరావు, కె.గౌరీశ్వరరావు, పాండు రంగారావు, బిడ్డిక ఆడిట్, శంకర్రావు, సత్యం తదితరులు ఉన్నారు.

జిల్లాలో 1173 పోలింగ్ కేంద్రాలు

ప్రజాశక్తి-విజయనగరం కోట

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా విజయనగరం జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల్లో 15,62,921 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాలు, బూత్‌లు ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించే విధులు, నిర్వహణపై అవగాహన కోసం ఇప్పటికే పిఒలు, ఒపిఒలకు మూడు దఫాల శిక్షణ పూర్తి చేశారు. ఎక్కడా ఎటువంటి సమస్యలూ తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల్లో ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు మోనటరింగ్ సెల్‌ను కూడా ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడు నియోజకవర్గాల్లో 1173 పోలింగ్ కేంద్రాలు, 1847 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. రాజాం నియోజకవర్గంలో 201 పోలింగ్ కేంద్రాలు ఉండగా 284 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు, బొబ్బిలి నియోజకవర్గంలో 174 పోలింగ్ కేంద్రాలు, 264 పోలింగ్ బూత్‌లు, చీపురుపల్లి నియోజకవర్గంలో 160 పోలింగ్ కేంద్రాలు, 257 పోలింగ్ బూత్‌లు, గజపతినగరం నియోజకవర్గం లో178 పోలింగ్ కేంద్రాల్లో 264 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు, నెల్లిమర్ల నియోజకవర్గంలో 164 పోలింగ్ కేంద్రాల్లో 284 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. విజయనగరం నియోజకవర్గంలో 108 పోలింగ్ కేంద్రాలకు గాను 260 పోలింగ్ బూత్‌లు,. శృంగవరపుకోట నియోజకవర్గంలో 188 పోలింగ్ కేంద్రాల్లో 270పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. జిల్లాలోని 7,70,805 మంది పురుషులు, 7,92,038 మహిళలు, 78 థర్డ్ జెండర్‌లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

బాబు హామీలను నమ్మొద్దు

- సూపర్‌సిక్స్‌లో ఉన్నవన్నీ పాత వాగ్ధానాలే
- అధికారంలో ఉన్నప్పుడు అమలు చేయకుండా వాటినే మళ్లీ జనంలోకి
- చంద్రబాబుపై సిఎం జగన్ విమర్శలు

ప్రజాశక్తి - బొబ్బిలి

చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉన్నవన్నీ పాత హామీలేనని, అధికారంలో ఉన్నప్పుడు అమలు చేయకుండా వాటినే మళ్లీ జనంలోకి వదులుతున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విమర్శించారు. బొబ్బిలిలోని స్థానిక బలిజిపేట రోడ్డు జెండావీధి జంక్షన్లో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో సిఎం జగన్ మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మవద్దని ప్రజలను కోరారు. 2014లో టిడిపి అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీపై మొదటి సంతకం చేస్తామని చెప్పి రూ.87వేల 612 కోట్లు మాఫీ చేయలేదన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ చేస్తామని చెప్పి రూ.14వేల 205 కోట్లు రుణమాఫీ చేయలేదని విమర్శించారు. ఆడపిల్ల పుడితే బ్యాంకు ఖాతాలో రూ.25వేలు వేస్తామని చెప్పి ఒక్కరూపాయి కూడా వేయలేదన్నారు. ప్రతి ఇంటికి ఉద్యోగం ఇస్తామని, ఉద్యోగం ఇవ్వకపోతే నిరుద్యోగ భతి ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. రాష్ట్రాన్ని సింగపూర్ లాగా అభివృద్ధి చేస్తామని, ప్రతి నగరాన్ని హైటెక్ సిటీ చేస్తామని చెప్పిన బాబు ఆచరణలో అభివృద్ధి చేయలేదని అన్నారు.

ఆ హామీలేవీ అమలు చేయకుండా ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు కొత్తకొత్త మోసాలతో సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోతో ప్రజల వద్దకు వస్తున్నారని అన్నారు. మోసకారి చంద్రబాబు సూపర్ సిక్స్ కాదు సూపర్ సెవెన్ మ్యానిఫెస్టోతో వచ్చినా ప్రజలు నమ్మబోరన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం (మిగతా..3లో)



బహిరంగ సభకు హాజరైన జనానుద్దేశించి మాట్లాడుతున్న సిఎం జగన్



బాబే కాదు.. జగనూ అంతే

- హామీల అమల్లో దొందూ దొందే
- పరస్పర విమర్శలతో ప్రజలను తప్పుతోవ
- బొబ్బిలి అభివృద్ధి పట్టని వైసిపి, టిడిపి

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి, బొబ్బిలి

మాజీ సిఎం చంద్రబాబు మాత్రమే కాదు... నేటి సిఎం జగన్మోహన్‌రెడ్డి కూడా హామీల అమలులో అంతే..! ఈ విషయంలో దొందూ దొందే. ఎన్నికల్లో విమర్శలు, ప్రతి విమర్శలతో బొబ్బిలి వాసులను మభ్యపెట్టడం తప్ప హామీలు నిలబెట్టుకోలేదు. చేస్తామని చెప్పినవి కూడా ఇద్దరూ చేయలేదు. సమస్యలనూ పట్టించుకోలేదు. వీటిని కప్పిపుచ్చుకునేందుకు రాష్ట్ర రాజకీయ పరిణామాలు, ఎన్నికల మేనిఫెస్టోలను కలగలిపి జనాన్ని మభ్యపెట్టి వెళ్లిపోయారు. బొబ్బిలి నియోజకవర్గ అభివృద్ధి మాత్రం పట్టడం లేదు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బొబ్బిలి వచ్చిన సిఎం జగన్మోహన్‌రెడ్డి స్థానిక సమస్యల ప్రస్తావన కన్నా రాష్ట్ర రాజకీయాలు, చంద్రబాబుపై, టిడిపి మేనిఫెస్టోపైనే గురిపెట్టారు. ముఖ్యంగా ఆయన 2014లో బాబు అధికారంలోకి వచ్చినప్పటికీ నాటి మేనిఫెస్టో అమలు చేయలేదని చెప్పుకొచ్చారు. జగన్ విమర్శనస్త్రాలతో బాబును ఉక్కిరిబిక్కిరిచేశారు. ఇది వాస్తవం కూడా. కానీ, 'తప్పులెన్నివారు తమ తప్పులెరుగరు' అంటూ వేమన చెప్పినట్టుగా జగన్ గత ఎన్నికలకు ముందుకు ప్రజా సంకల్ప యాత్రపేరిట బొబ్బిలి వచ్చిన జగన్, ఎమ్మెల్యే శంబంగి చిన్నవెంకటప్పలనాయుడు కలిసి ఇచ్చిన హామీలను (మిగతా..3లో)

'జగన్‌తోనే సంక్షేమం'

ప్రజాశక్తి- గరివిడి

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు బొత్స సందీప్ అన్నారు. మండలంలోని వెదుళ్ల వలస ఉపాధి వేతనదారుల వద్దకు వెళ్లి ఆయన బుధవారం ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ వెదుళ్లవలస గ్రామానికి బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలోనే రూ.4 కోట్లతో సబ్ స్టేషన్‌ను 50 రోజులలో పూర్తి చేశామన్నారు. సిసి రోడ్లు, కాలువలు, చీపురుపల్లి, గర్భాం వరకు సుమరుగా రూ.9 కోట్లతో తారు రోడ్డు వేయిస్తున్నామన్నారు. ఎమ్మెల్యేగా బొత్స సత్యనారాయణని, ఎమ్‌పిగా బెల్లాన చంద్రశేఖర్‌ని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, వైస్ ఎంపిపి గుడివాడ వెంకట శ్రీరాములునాయుడు, సర్పంచ్ గుడివాడ తమ్మినాయుడు, ఎయంసి డైరెక్టర్ బర్నాల సూర్యనారాయణ, నడుపూరి అప్పలనాయుడు, మన్నెపూరి లక్ష్మణరావు, మన్నెపూరి శ్రావణ్, బర్నాల సుగుణ తదితరులు పాల్గొన్నారు.



గరివిడి: మాట్లాడుతున్న బొత్స సందీప్

భోగాపురం: రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని నెల్లిమర్ల నియోజకవర్గ వైసిపి అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని ఐదు పంచాయతీల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. వైసిపి మండల అధ్యక్షులు ఉప్పాడ సూర్యనా రాయణ రెడ్డితో కలిసి ఏ రావివలసలో ఉప్పాడ శివారెడ్డి, గూడెపు వలసలో కొల్లి రామ్మూర్తి, దల్లి పేటలో దల్లి శ్రీనివాసరావు, బైరెడ్డిపాలెంలో బైరెడ్డి యర్రప్పలనారాయణ, ప్రభాకర్ రెడ్డి, రెడ్డి కంచెరులో బైరెడ్డి రమణ, శీరపు గురునాద్ రెడ్డి, పోలిపల్లిలో కర్రోతు వెంకటరమణ, పతివాడ రామకృష్ణల ఆధ్వర్యంలో ప్రచారాన్ని చేపట్టారు. మూడోసారి తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. నాయకులు మణిదీప్ నాయుడు, పడాల, శ్రీనివాసరావు, సుందర హరీష్, భాను, గాలి రాజారెడ్డి, కర్రోతు శంకర్, పిన్నింటి చిన్న పాల్గొన్నారు.

వైసిపిని మరోసారి ఆదరించి గెలిపించాలి

నెల్లిమర్ల: సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని మరోసారి ఆదరించి గెలిపించాలని ఎమ్మెల్సీ డాక్టర్ పి.సురేష్ బాబు కోరారు. బుధవారం ఆయన మండలంలోని మొయిద, పూతిక పేట, కొండగుంపాం, గరికిపేట, పారసం, బూరాడ పేట, చంద్రంపేట, కొండవెలగాడ గ్రామాల్లో వైసిపి అభ్యర్థి బడ్డు కొండ అప్పలనాయుడుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ సురేష్‌బాబు మాట్లాడుతూ ప్రజలందరూ మరోసారి ఎమ్మెల్యేగా బడ్డుకొండ అప్పల నాయుడును, ఎమ్‌పిగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించా లని కోరారు. ఈ ప్రచారంలో వైసిపి మండల అధ్యక్షుడు చనమల్ల వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసి నాయుడు. జిల్లా ప్రధాన కార్యదర్శి అంబల్ల శ్రీరాముల నాయుడు, వైస్ ఎంపిపిలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠం, కోట్ల పైడినాయుడు, గిరిబాబు, సంతోష్ బాబు, చనమల్ల తులసి, రేగాన శ్రీనివాసరావు పాల్గొన్నారు.


డెంకాడ: మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

డెంకాడ: వైసిపితోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని అక్కివరం గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తనని ఎమ్‌పిగా బెల్లాన చంద్రశేఖర్ ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల అవగానే తిరిగి అమెరికా వెళ్లిపోయే నాన్ లోకల్ వ్యక్తికి ఓటేస్తే ప్రమాదం అన్నారు. నిత్యం నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరించే వ్యక్తులను ఎన్నుకోవాలన్నారు. వైసిపి అభ్యర్థులను గెలిపించాలని మండలం లోని బంగార్రాజు పేట, గొలగాం, గంట్లాం గ్రామాల్లో ఎంపిపి బంటుపల్లి వాసుదేవరావు, ఎమ్మెల్యే తనయుడు ప్రదీప్ నాయుడు, ఎమ్‌పి బెల్లాన కుమారుడు వంశీకృష్ణ బుధవారం ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మి నాయుడు, సర్పంచులు రమణరాజు, బుర్లె అప్పల నాయుడు, సాడి ఈశ్వరరావు, బాలి సత్యనారాయణ, కంది త్రిమూర్తులు, పతివాడ సత్యనారాయణ పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న జనసేన అభ్యర్థి మాధవి

'అవకాశమిస్తే అభివృద్ధి చేస్తా'

ప్రజాశక్తి - పూసపాటిరేగ

ఎమ్మెల్యేగా తనకు అవకాశమిస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి లోకం నాగమాధవి అన్నారు. బుధవారం మండలంలోని కొవ్వాడ, గొల్లపేట, పేరాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఉపాది హామీ పథకం పనులు జరుగుతున్న చెరువుల వద్దకు వెళ్లి మహిళలతో మట్లాడారు. ఈ సందర్భంగా మీ ఆడబిడ్డగా ఆశీర్వదించాలని కోరారు. గ్లాసుగుర్తుపై ఓటువేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు మాట్లాడుతూ చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసేందుకు మనం మాదవమ్మను గెలిపించుకోవాలన్నారు. ప్రచారంలో టిడిపి మండల అధ్యక్షులు మహంతి శంకరావు, పిన్నింటి సన్యాసినాయుడు, నాయకులు ఆకిరి ప్రసాదరావు, జనసేన మండల అధ్యక్షులు జలపారి శివ, నాయకలు మహంతి శివ, పతివాడ శ్రీను, బాలా అప్పలరాజు, పులపా మల్లేశ్వరావు, నక్కాన రమణ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో ఉద్యమాలు

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్యనారాయణ
- పలు చోట్ల మేడే సంబరాలు

ప్రజాశక్తి-శృంగవరపుకోట

మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల రక్షణ కోసం భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధమౌదామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్యనారాయణ పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా బుధవారం మండలంలోని వెంకటరమణపేట క్వారీలు, కొత్తూరు గ్రామంలో, పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, దేవి కూడలిలో ఆటోస్టాండ్ వద్ద ఆయన అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఎన్నో సమస్యలను పోరాడి పరిష్కరించుకున్నామని తెలిపారు. నేడు మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను నేరుగార్చే చట్టాలను తీసుకొస్తున్నారని విమర్శించారు. మోడీ విధానాల వల్ల దేశంలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని ఆలోచనలో ఉన్నారని తెలిపారు. ఐక్య ఉద్యమాలతో పోరాడి మోడీ ఎత్తులను చిత్తు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ, జిల్లా నాయకులు చెలికాని ముత్యాలు, చంటి, సత్యనారాయణ, నాయుడు, దేవి, గోవిందా, భారతి, వరం తదితరులు పాల్గొన్నారు.

జామి : జామి బస్టాండ్లో కార్మికులు మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనియన్ నాయకులు కిరణ్, కిషోర్, రమణ తదితరులు పాల్గొని, సిఐటియు జెండా ఆవిష్కరించారు. మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించి, పంపిణీ చేపట్టారు. జాగరం గ్రామంలో జాగారం వాసవి క్లబ్ ఆధ్వ ర్యంలో మేడే నిర్వహించారు. ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.

నెల్లిమర్ల : నగర పంచాయతీలో సిఐటియు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిమ్స్ ఆసుపత్రి వద్ద మిమ్స్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి మిరప నారాయణ మేడే జెండా ఎగుర వేశారు. అనంతరం అధ్యక్షులు టివి రమణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సురేష్, యూనియన్ ప్రధాన కార్యదర్శి మిరప నారాయణ మాట్లాడుతూ మిమ్స్ ఉద్యోగులు, కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కరించుకు న్నారని ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సిఐటియు నాయకులు కిల్లంపల్లి రామారావు, మిమ్స్ యూనియన్ నాయకులు కె. కామునాయుడు, ఎం. నాగ భూషణం, గౌరి, బి. బంగారు నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఎపి బేవరేజేస్ డిపో వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు రెడ్డి శంకరరావు జెండా ఆవిష్కరణ చేశారు. నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఏపి మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు కిల్లంపల్లి రామారావు, నాయకులు యుఎస్ రవి కుమార్ జెండా ఎగుర వేశారు. యూనియన్ నాయకులు టి. బాబు రావు, హరిబాబు, శ్రీను పాల్గొన్నారు. జరజాపుపేటలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే జెండాను ఎగురవేశారు. మొయిద జంక్షన్‌లో ఆటో కార్మికుల ఆధ్వర్యంలో కార్మికుడు టి. అప్పల నరసయ్య జెండా ఎగుర వేశారు. స్థానిక విద్యుత్ జిల్లా స్టోర్స్ వద్ద హమాలీ సంఘం ఆధ్వర్యంలో హమాలీ సంఘం నాయ కులు జెండా ఎగుర వేశారు. భవన నిర్మాణ కార్మికులు ఎం.ప్రకాష్, జె. సత్యా రావు, ఎం.అప్పన్న, హమాలీ సంఘం నాయకులు పి.లక్ష్మణ రావు, కె. గోవిందరావు, అప్పలనాయుడు, పాల్గొన్నారు.


నెల్లిమర్ల: మాట్లాడుతున్న సురేష్, టివి రమణ

బొబ్బిలి : మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం మేడే సందర్భంగా సిఐటియు జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఎం.శ్రీనివాసరావు ఎగురవేశారు. అంబేద్కర్ విగ్రహానికి సొరు సాంబయ్య పూలమాలలు వేశారు. కార్మికుల హక్కులకు నష్టం చేసే లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఝాన్సీ పిలుపునిచ్చారు. పట్టణ కళాసీ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తాండ్ర పాపారాయ విగ్రహం జంక్షన్లో బహిరంగ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఇఫ్టూ(న్యూ) రాష్ట్ర కమిటీ సభ్యులు బి.శంకరరావు, పట్టణ కళాసీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బి.అప్పలస్వామి, డి.వర్మ పాల్గొన్నారు.

రామభద్రపురం : స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్సు వద్ద వివిధ కార్మిక సంఘాల నాయకులతో కలిసి సిఐటియు మండల కార్యదర్శి బలస శ్రీనివాసరావు ఎర్రజెండాను ఎగురవేశారు. దళితవాడలో అరుణ పతాకాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులు మణికుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో లక్ష్మి, సత్యవతి, చిన్నమ్ములు, పోలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస : కొత్తవలసలో ఆటో స్టాండ్, జిందాల్, మురా కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు మేడేను నిర్వహిం చారు. సిఐటియు జిల్లా నాయకులు గాడి అప్పారావు జెండాను ఎగురవేశారు. జిందాల్ కార్మికులు నమ్మి చినబాబు, బొట్ట రాము, ఈశ్వరావు, ఆటో, మురా కార్మికులు పాల్గొన్నారు. కొత్తవలస జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో మండల లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో మేడేను నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి విజయ్ చందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.వి.ఎల్ దేవి, కార్యదర్శి డి.శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు ఎన్. శ్రీరామమూర్తి, జి.మహేంద్ర, శివప్రసాద్ పాల్గొన్నారు.

వేపాడ : మండలంలోని సోంపురం క్వారీ కూడలి, బొద్దాం కూడలిలో సిఐటియు నాయకులు చల్లా జగన్ ఆధ్వర్యాన మేడే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రామస్వామి పేట అప్పలనాయుడు, పాటూరు అప్పలనాయుడు, జి.గోవింద, పాలు శ్రీను, దారబాబు,వై.రమణ పాల్గొన్నారు.

గరివిడి: మే డే సందర్భంగా మండలంలో దేవాడ మైన్స్ డిఎఫ్ఎన్ ఆర్ఎంఎంఆర్‌బిఎస్‌బిఎఫ్ అండ్ దాస్ కంపెనీ దగ్గర, మెయిన్ రోడ్‌లో గల సిఐటియు ఆఫీస్ దగ్గర నాయకులు జెండా ఎగరవేశారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎ.గౌరి నాయుడు, మైన్స్ వర్కర్స్ యూనియన్ సంఘం నాయకుల, పర్మినెంట్ కార్మికులు పాల్గొన్నారు.

దత్తిరాజేరు: మండలంలోని కోమటిపల్లి ఆటో స్టాండ్ వద్ద శ్రీ మజ్జి గౌరమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని చేపట్టారు. యూనియన్ అధ్యక్షులు ఎల్ గాలినాయుడు, కార్యదర్శి బి.అప్పలనాయుడు జెండా ఆవిష్కరణ చేపట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లె శ్రీనివాస్, న్యూటన్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ బడే ప్రసాద్, ఆటో కార్మికులు రామారావు, చంటి, లక్ష్మణరావు, శ్రీను, బాబి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం: మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కులు కోసం పోరాటం చేయాలని సిఐటియు నాయకులు ఎస్.గోపాలం కోరారు. స్థానిక స్టేట్ బ్యాంక్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్లు, డప్పు కళాకారులు పాల్గొన్నారు.


గజపతినగరం: మాట్లాడుతున్న జి.శ్రీనివాస్

గజపతినగరం: స్థానిక మెయిన్ రోడ్డు ఎస్‌బిఐ ఆవరణలో మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. పంచాయతీ కార్మిక నాయకులు కనకరాజు, అంగన్‌వాడీ నాయకులు సుభాషిని, రిక్షా కార్మిక నాయకులు సూర్యనారా యణలు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కులపై పోరాటం చేయాలన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు బి కాంతారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి. రాము, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు హరికృష్ణ, పంచాయతీ కార్మికులు, రిక్షా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రేగిడి: మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా ఉండి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిఐటియు బొబ్బిలి డివిజన్ జిల్లా అధ్యక్షులు పి. శంకరరావు అన్నారు. ఈ మేరకు బుధవారం ఉంగరాడ మెట్ట వద్ద 139వ మే డే దినోత్సవం వేడుకల్లో భాగంగా భవన నిర్మాణ కార్మికులు వంజరాపు తిరుపతిరావు, మడపాన తిరునాధ రవిశంకర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా ఉండి, పెట్టుబడిదారీ వర్గాన్ని దాని కొమ్ముగాస్తున్న పాలకవర్గాలను ఓడించేందుకు పోరాడాలని పిలుపుని చ్చారు.


రేగిడి: మాట్లాడుతున్న పి.శంకరరావు



గుమ్మలక్ష్మీపురంలో ర్యాలీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మండంగి రమణ

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మే 13న జరగనున్న ఎన్నికల్లో ఇండియా వేదిక మద్దతుతో పోటీ చేస్తున్న కురుపాం నియోజకవర్గం సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ, అరకు ఎంపి అభ్యర్థి పి.అప్పల నరసను గెలిపించి గిరిజన హక్కులను కాపాడుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సుబ్బారావమ్మ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గుమ్మలక్ష్మీపురం బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎల్విన్‌పేట నుంచి గుమ్మలక్ష్మీపురం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. కేంద్రంలో పదేళ్ల పాటు బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా పాలన సాగిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ముఖ్యంగా గిరిజనుల పట్ల వివక్షత చూపుతూ పలు రాష్ట్రాల్లో వారిపై దాడులు చేయించడం, గిరిజనులకు ఉన్న హక్కులు, చట్టాలను నిర్వీర్యం చేస్తూ రక్షణ లేకుండా చేస్తుందని విమర్శించారు. జిఒ 3 రద్దు చేసిందని, 1/70 చట్టం పట్టష్టంగా అమలు కావడంలేదని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తుందని గిరిజనులకు వివరించారు. ఒకవైపు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే మరో వైపు నిత్యావసర ధరలు పెంచుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం వేసిందన్నారు. మతతత్వ విధానాలతో ప్రాంతాలను విభజించి ప్రజల మధ్య చిచ్చు పెడుతుందని తెలిపారు. మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే ప్రజలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ఇటువంటి తరుణంలో గిరిజనుల పక్షాన ఉంటూ నిరంతరం పోరాటాలు సాగిస్తున్న సిపిఎం అభ్యర్థులను చట్టసభలకు పంపిస్తే హక్కులు, చట్టాలను కాపాడుకోగలం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోలక అవినాష్, నాయకులు పువ్వల మోహనరావు, పాండురంగారావు, ఆడిట్, బిడ్డిక శంకర్రావు, సిఐటి మండల కార్యదర్శి కె.గౌరీశ్వరరావు, ఎంఎం నూకయ్య, పి.శ్రీరాములు, పి ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

బాబు హామీలను నమ్మొద్దు

(మొదటిపేజీ తరువాయి)

పాటించి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు టికెట్లు కేటాయించామని చెప్పారు. విద్య, వైద్యం, వ్యవసాయం మెరుగుకు, పేదవాడుకి న్యాయం జరగాలన్న, అవినీతి రహిత పాలన అందించాలన్న రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. సభలో వైసీపీ ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ, ఎంపి అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

ఎండల తీవ్రతకు సొమ్మసిల్లి పడిపోయిన మహిళ

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సభకు వచ్చిన ఒక మహిళ సొమ్మసిల్లి పడిపోయింది. సిఎం జగన్మోహన్ రెడ్డి సభ గంట ఆలస్యంగా ప్రారంభం కావడంతో సభకు వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎండలు అధికంగా ఉండడంతో తాగునీరు లేక దాహంతో ఇబ్బందులు పడ్డారు. కోట జంక్షన్లో ఒకమహిళ సొమ్మసిల్లి పడిపోయింది.

40 నిమిషాలు ఆలస్యంగా చేరుకున్న జగన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బొబ్బిలి సభకు 40నిమిషాలు ఆలస్యంగా చేరుకున్నారు. ఉదయం 10.45 నిమిషాలకు బొబ్బిలి చేరుకోవాల్సి ఉన్నప్పటికీ 11.25 నిమిషాలకు చేరుకున్నారు. హెలిప్యాడ్ నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్, రైల్వే జంక్షన్, పోలీసు స్టేషన్ మీదుగా సభా వేదికకు సిఎం జగన్ బస్సులో చేరుకున్నారు. అనుకున్న సమయం కంటే ఆలస్యంగా రావడంతో కార్యకర్తలు, అభిమానులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సిఎం జగన్‌కు ఉత్తరాంధ్ర కన్వీనర్ వైవి సుబ్బారెడ్డి, ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర, ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఘన స్వాగతం పలికారు.

బాబే కాదు... జగనూ అంతే..

(మొదటిపేజీ తరువాయి)

మర్చిపోయారు. ఈ మాటకొస్తే అంతకు ముందుకు చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇందులో చాలా హామీలు ఇచ్చి పట్టించుకోకుండా వదిలేశారు. దీంతో, సోమవారం నాటి సభలోనే వాటిని గుర్తుచేసుకున్నారు. 2018 అక్టోబర్ 17న బొబ్బిలి బలిజిపేట రోడ్డులో వాటర్ ట్యాంక్ జంక్షన్‌లో ప్రజా సంకల్ప సభను నిర్వహించారు. అప్పట్లో మూతపడిన శ్రీలక్ష్మి శ్రీనివాస జ్యూట్ మిల్లును తెరిపిస్తామని, ఎన్‌సిఎస్ చక్కెర కర్మాగారాన్ని బాగా నడిచేలా చూసి చెరకు బకాయిలు ఇప్పిస్తామని, బొబ్బిలి, తెర్లాం మండలాల్లో తోటపల్లి కాలువపై ఎత్తుపోతల పథకాలను ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు అందిస్తామని హామీలు ఇచ్చారు. అప్పటిలో ఇచ్చిన హామీలలో ఎన్‌సిఎస్ ఆస్తులను అమ్మి చెరకు బకాయి బిల్లులు చెల్లించారు. ఆచరణలో ఇవేవీ అమలుకు నోచుకోలేదు. వీటిపై సమాధానం చెప్పాల్సిన సిఎం జగన్ కేవలం చంద్రబాబుపై విమర్శలకు పరిమితమయ్యారు. ఆచరణలో జ్యూట్‌మిల్లు విక్రయానికి స్థానిక ఎమ్మెల్యేనే సహకరించారని విమర్శలు ఉన్నాయి. ఎన్‌సిఎస్ చక్కెర కర్మాగారాన్ని తెరిపించలేదు సరికదా, ఉన్న ఆస్తుల విక్రయానికి ప్రభుత్వమే యాజమాన్యాన్ని ప్రోత్సహించి రైతులకు అన్యాయం చేసింది. తోటపల్లి నీరు ఎండమావిగానే మిగిలింది. గడిచిన ఐదేళ్లలో వైసిపి హామీలు నిలబెట్టుకోకపోయినప్పటికీ ప్రతిపక్షంగా చెప్పుకుంటున్న టిడిపి వాటిగురించి నిఖరంగా నిలదీసిన సందర్భాలు లేవంటే అతిశయోక్తి కాదు. ఈనేపథ్యంలో బాబు, జగన్ హామీలు, అమలుపై 'ఎల్లమ్మను ఎంచక్కర్లేదు... పోలమ్మను పోల్చక్కర్లేదు' అంటూ కొందరు, 'ఇద్దరూ గంతకు తగ్గబొంతలే' అంటూ మరికొందరు చర్చించుకోవడం వినిపించింది.

పథకాలే విజయానికి రక్ష

వైసిపి అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- కొత్తవలస

రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పార్టీ విజయానికి శ్రీరామరక్షని ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలో బుధవారం అడ్డుపాలెం, నిమ్మలపాలెం, రాయపురాజుపేట బలిగొట్టు కొత్త సుంకరపాలెం, కంటకాపల్లి, కొత్తూరు, సాంబయ్యపాలెం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. మోసపూరిత మాటలు చెప్పి ప్రజలను నమ్మించి మోసం చేసిన చంద్రబాబు మాటలను నమ్మవద్దు అని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి పీఠం ఎక్కించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, జెడ్‌పిటిసి నెక్కల శ్రీదేవి, కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య, రామస్వామి, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు గొరపల్లి శివ, సర్పంచులు మదిన అప్పలరావు, సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆడ్డుపాలెంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



కొవ్వాడలో ప్రచారం చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు అప్పలనాయుడు, మాధవి

కూటమితోనే భవిష్యత్తు : కలిశెట్టి

ప్రజాశక్తి విజయనగరం కోట

కూటమి తోనే రాష్ట్ర భవిష్యత్తు అని విజయనగరం పార్లమెంట్ ఎన్‌డిఎ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. బుధవారం పూసపాటిరేగ మండలం కొవ్వాడలో ఎన్నికల ప్రచారంలో నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లోకం మాధవి కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలిశెట్టి మాట్లాడుతూ ప్రజల అమూల్యమైన ఓటును సైకిల్, గాజుగ్లాసు గుర్తులపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు .

వైసిపి ప్రచార రథాలు ప్రారంభం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని వైసిపి నగర అధ్యక్షుడు ఆసపు వేణు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ప్రచార వాహనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కోలగట్ల వీరభద్రస్వామి తోనే సాధ్యమని పునరుద్ఘాటించారు. కావున ప్రతి ఒక్కరు మరల కోలగట్ల వీరభద్ర స్వామిని ఎమ్మెల్యేగా బెల్లాన చంద్రశేఖర్‌ను ఎంపిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్, సీనియర్ కార్పొరేటర్ కంటుభుక్త తవిటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక ద్రోహి మోడీని ఓడించండి

(మొదటిపేజీ తరువాయి)

ఐఎస్‌టియుసి ఆధ్వర్యంలో ..

అన్నారు. దేశానికి అన్నంపెట్టే రైతులను సైతం రోడ్డున పడేసే చట్టాలు తీసుకొస్తుందన్నారు. దేశాన్ని దోపిడీ దార్లుకు, పెట్టుబడి దారులకు దోచుకోవడానికి అనుగుణంగా పాలన సాగిస్తుందన్నారు. మేడే స్ఫూర్తితో హక్కుల సాధనకు, చట్టాలను కాపాడుకోడానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. తొలుత ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాల యం వద్ద కె.రామచంద్రరావు జెండా ఆవిష్కరించారు. ముఠా కళాసి వర్కర్స్ ఆధ్వర్యంలో డాబాతోట, ఎపి బేవరేజెస్‌లో రెడ్డి శంకర్రావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి కోవెల వద్ద బి.రమణ, ఎల్‌బిజి భవనం వద్ద ఎ.జగన్మోహన్‌రావు, అంబేద్కర్ జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్, బాబామెట్ట, దాసన్న పేట రింగ్ రోడ్డు, ఎస్‌విఎన్ నగర్ , మెడికల్ కళాశాల, ఎమ్మార్ హాస్పిటల్ ఆటో స్టాండ్‌లు, వ్యవసాయ విశ్వవిద్యా లయం తదితర చోట్ల జెండా ఆవిష్కరణలు జరిగాయి. కార్యక్రమంలో సిఐటియు నాయకులు త్రినాధ్, భాస్కర్రావు, సింహాచలం, కృష్ణ, బుజ్జమ్మ, రాఘవ, రామునాయుడు, నర్సింగరావు, లక్ష్మణరావు, రామచంద్రరావు, బుచ్చయ్య, ఐద్వా, డివైఎఫ్ఐ నాయకులు లక్ష్మి, సతీష్ ఆటో, హమాలీ, మెడికల్ రిప్‌లు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఐఎస్‌టియుసి ఆధ్వర్యంలో ..

పిడబ్ల్యు మార్కెట్ లో ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు మొదిలి శ్రీనివాసరావు హాజరై పతాక ఆవిష్కరణ చేశారు. మేడే విశిష్టతను కార్మికులకు వివరించారు.. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి అనుబంధ సంఘాలు నాయకులు, వివిధ జట్టు మేస్త్రిలు, కార్మికులు పాల్గొన్నారు.

ఎఐఎఫ్‌టియు ఆధ్వర్యాన..

మేడే అందించిన పోరాట స్ఫూర్తితో కార్మిక హక్కులు,చట్టలు కాపడుకోవడం కోసం ఉద్యమించాలని ఎఐఎఫ్‌టియు నాయకులు బెహరా శంకరరావు, రెడ్డి నారాయణరావు పిలుపునిచ్చారు. ఆర్టీసి కాంప్లెక్స్ ఆటో స్టాండ్ వద్ద యూనియన్ జెండా ఆవిష్కరణ చేశారు.

నేరాలు ఘోరాలు

నాలుగు ఎకరాల జీడి తోట దగ్ధం

ప్రజాశక్తి - జియ్యమ్మవలస

మండలంలోని తాళ్లడుమ్మ పంచాయతీ రావాడ సమీపాన గల జీడితోటకు గుర్తు తెలియని వ్యక్తి నిప్పంటించడంతో సుమారు నాలుగు ఎకరాల జీడి తోట అగ్నికి ఆహుతయ్యింది. చినమేరంగికి చెందిన మీసాల బుల్లిబాబు కౌలు రైతుకు చెందిన 2.10 ఎకరాలు కాగా, రావాడకు చెందిన మర్రి పారమ్మ, దత్తి శ్రీనివాసరావు మరో రెండు ఎకరాల జీడి తోట కాలి బూడిదైందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ సింగారపు రవణమ్మ స్పందించి గుమ్మలక్ష్మీపురం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా వారు వెంటనే వచ్చి మంటలను అదుపు చేశారు.

విషాహారం తిని ఆవు, దూడ మృతి

ప్రజాశక్తి-వేపాడ

మండలంలోని దబ్బిరాజుపేట గ్రామంలో బుధవారం ఉదయం విషాహారం తిని ఆవు, దూడ మృతిచెందాయి. రైతు దాణా పెట్టాక రెండు పశువులు నేలపై పడి విలవిల్లాడిపోయాయి. వెంటనే పశువైద్యాధికారి సింహాచలం నాయుడికి సమాచారం ఇచ్చారు. ఆయన అక్కడికి చేరుకుని పరీక్షించగా అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. దీంతో ఆవుపై ఆధారపడి బతుకుతున్న పాడి రైతు కుటుంబం ఆవేదన చెందుతోంది. పశు వులకు బీమా ఉందని, క్లయిం పెట్టి న్యాయం చేస్తామని పశు వైద్యాధికారి తెలిపారు.

పోక్సో కేసులో నిందితుడికి ఏడాది జైలు

ప్రజాశక్తి - రామభద్రపురం

స్థానిక పోలీసు స్టేషనులో 2020లో నమోదైన పోక్సో కేసులో నిందితుడుకు ఏడాది జైలు, రూ.1000 జరిమానా విధించినట్లు బొబ్బిలి రూరల్ సిఐ తిరుమలరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఆయన బుధవారం మీడియాకు వెల్లడించారు. మండలంలోని కోటశిర్లాం గ్రామానికి చెందిన గర్భాపు వినయ్ కుమార్ (25) ఇంటర్ ప్రథమ సంవత్సరం (బిడిఎస్) చదువుతున్న ఒక బాలిక వెంటపడుతూ నమ్మించి మోసం చేసి లైంగిక నేరానికి పాల్పడ్డాడని బాలిక అమ్మమ్మ పి. లక్ష్మమ్మ రామభద్రపురం పోలీసు స్టేషనులో 2020లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ కృష్ణమూర్తి కేసు నమోదు చేసారు. ఈ కేసులో అప్పటి బొబ్బిలి ఎఎస్‌పి గౌతమిశాలి, దర్యాప్తు చేసి, నిందితుడిని అరెస్టు చేసి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేశారు. నిందితుడిపై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కె.నాగమణి పై విధంగా శిక్ష విధించినట్లు సిఐ తెలిపారు. కేసు చేధనలో కీలక పాత్ర పోషించిన రామభద్రపురం ఎస్ఐ జ్ఞానప్రసాద్, హెచ్.సి.గణేష్, సి.ఎం.ఎస్.హెచ్‌సి రామకృష్ణలను సిఐ అభినందించారు.

10 ఎకరాల గడ్డివాములు దగ్ధం

ప్రజాశక్తి - వీరఘట్టం

మండల కేంద్రంలోని శ్రీ కోట దుర్గ ఆలయానికి సమీపాన పలిమిరి మౌలికి చెందిన పది ఎకరాల గడ్డివాముకుక గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. చేశారు. మంటలను అదుపు చేసేందుకు పాలకొండ అగ్నిమాపక సకటానికి సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ ఫోన్లు పనిచేయకపోవడంతో పార్వతీపురం అగ్నిమాపక శకటానికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపు చేశారు. గడ్డివాములకు చుట్టుపక్కల ఉన్న గేదెలను, దూడలను తప్పించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అగ్నిమాపక అధికారులు తెలిపారు .


విజయనగరం

విజయనగరంలో రసవత్తర పోరు

- ఎన్నికల బరిలో 15 మంది అభ్యర్థులు
- స్వతంత్ర అభ్యర్థి గీతకు గ్లాస్‌గుర్తు కేటాయింపు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ రసవత్తరంగా మారనుంది. ఎన్నికల బరిలో 15 మంది బరిలో నిలిచారు. అయినప్పటికీ మే 13 తేదిన జరగనున్న ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయా అంటే అవుననే అంటున్నారు. విజయనగరం ఎసెంబ్లికి ఎమ్మెల్యే అభ్యర్థులుగా 15 మంది పోటీ లో అన్నారు. 16 మంది అభ్యర్దులు నామినేషన్లు అర్హత సాధించగా స్వతంత్ర్య అభ్యర్థి మండలి శ్రీనివాసరావు నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో బరిలో 15 మంది నిలిచారు. వివిధ జాతీయ, రాష్ట్ర పార్టీల నుంచి పి.అదితి విజయలక్ష్మి గజపతిరాజు(టిడిపి), కోలగట్ల వీరభద్రస్వామి(వైసిపి), సుంకరి సతీష్‌కుమార్(కాంగ్రెస్), అర్జి శివప్రసాద్ (బిఎస్‌పి), కాళ్ల సూరిబాబు(జాతీయ జనసేన పార్టీ), చింతపల్లి దుర్గారావు (జైభీమ్‌రావ్ భారత్ పార్టీ), పెనుమత్స కరుణాకర్ (సమాజ్‌వాదీ పార్టీ), పోలిపల్లి కిరణ్ కుమార్ అఖిల్ (అఖిలభారతీయ జన సంఘ్), ఎంబి గురునాధ శర్మ (యుగత తులసి పార్టీ) పోటీలో ఉండగా మరో ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు.

చతుర్ముఖ పోటీ

ప్రధానంగా వైసిపి, టిడిపి, కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన మీసాల గీత మధ్య చతుర్ముఖ పోటీ నెలకొంది. ఆరుగురు స్వతంత్ర అభ్యర్థుల పోటీ వల్ల ప్రధాన పార్టీల అభ్యర్థులకు తలనొప్పిగా మారనున్నారు. వీరంతా ఎవరి ఓట్లు చీలుస్తారోనన్న ఆందోళన ఆయా అభ్యర్థుల్లో నెలకొంది. ప్రధానంగా మీసాల గీతకు గాజు గ్లాస్ గుర్తు కేటాయించడంతో ఆమె వల్ల ఎవరికి ఎవరికి నష్టం అనే చర్చ నియోజకవర్గంలో సాగుతుంది. టిడిపి ఓట్లు చీలిపోతాయని అధికార పార్టీ వైసిపి భావిస్తుండగా, తమకు ఎటువంటి నష్టమూ లేదని టిడిపి చెబుతోంది. గత ఎన్నికల్లో జనసేనకు, బిజెపికి పడిన ఓట్లు ఈ ఎన్నికల్లో కూటమి ఏర్పాటు వల్ల టిడిపికి పడతాయని, ఆమేరకు టిడిపి లాభపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎవరు లెక్కలు, అంచనాలు వారు వేసుకుంటున్నా స్వతంత్ర అభ్యర్థులతో పాటు వివిధ పార్టీల నుంచి 12 మంది పోటీలో ఉండటంతో నియోజకవర్గంలో రసవత్తర పోటీ నెలకొంది. ఇప్పటికే వైసిపి, టిడిపి అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇంటింటి ప్రచారంతో పాటు వార్డుల వారీ సభలు నిర్వహించారు. తాజాగా టిడిపి,జనసేన, బిజెపి కూటమి మేనిఫెస్టో విడుదల చేయడం, అందులో ఉచిత పథకాలు ఎక్కువగా ఉండడంతో ఆ పార్టీలో జోష్ కనిపిస్తోంది. అదే సందర్భంలో నవరత్నాలతో పాటు అమ్మఒడి, చేయూత, వడ్డీలేని రుణాలు తమకు ఓట్లు రాలుస్తాయని వైసిపి భావిస్తోంది. కాంగ్రెస్ పార్టీ టిడిపి, జనసేన, బిజెపి కూటమితోపాటు, బిజెపికి అంటకాగుతున్న వైసిపి వల్ల దేశానికి, రాష్ట్రానికి చేస్తున్న నష్టాలపై ప్రచారం సాగిస్తోంది. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,57,205 మంది ఉండగా, వారిలో 44,555 మంది యువ ఓటర్లు ఉన్నారు. అలాగే మహిళా ఓటర్లు 1,32,347 మంది ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది ఎటువైపు మొగ్గు చూపితే అటువైపు గెలుపు అవకాశాలు ఉంటాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సిందే.


కోలగట్ల వీరభద్రస్వామి వైసిపి


అదితి గజపతిరాజు టిడిపి


సుంకరి సతీష్ కాంగ్రెస్

ఓటర్ల వివరాలు

మొత్తం ఓటర్లు	2,57,205
పురుషులు	1,24,829
మహిళలు	1,32,347
థర్డు జెండర్	29
ఎన్ఆర్ఐ ఓటర్లు	33
సర్వీసు ఓటర్లు	555

కార్యకర్తే.. వ్యూహకర్త

- ప్రచారంలో ప్రధాన భూమిక
- తమ నాయకుల గెలుపు కోసం కృషి



ప్రజాశక్తి - కురుపాం

ఎన్నికల వేడి పెరుగుతుండడంతో ముఖ్యనాయకులంతా తమ వ్యూహాలతో పోరుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గెలుపు దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అయితే అభ్యర్థి ప్రచారం చేస్తున్నా కింద స్థాయిలో ప్రణాళిక రచనలో కార్యకర్తలదే కీలక పాత్ర అని చెప్పాలి. ఏ పార్టీకైనా కార్యకర్తలే మూలస్తంభాలు అని చెబుతుంటారు. అభ్యర్థులకు అండదండలు అందించే కీలక బాధ్యత దగ్గర నుంచి ప్రచార సారథ్యానికి ఊతమందించే పనివరకు అన్ని వారి చేతుల మీదుగా జరగాల్సిందే.

కార్యకర్తలతో సమాలోచనలు

అన్ని పార్టీల నాయకులు వారి కార్యకర్తలతో సమాలోచనలు చేస్తున్నారు. ఏ గ్రామంలో ఎలాంటి ప్రచారాస్త్రాలు ఉపయోగించాలి. ఏ వర్గాన్ని ఎలా ఆకట్టుకోవాలన్న విషయాల' గురించి తెలుసుకుంటున్నారు. దీనికి ప్రధాన సమాచార వనరు కార్యకర్తలే. వివిధ వర్గాల సమాచారం తెలుసుకుని తమ నేతలకు ఆ వివరాలను ఎప్పటికప్పుడు అందిస్తున్నారు. పార్టీ ఎక్కడ కీలకంగా ఉంది. ఎక్కడ డీలా పడింది అనే విషయాలు వారే వివరిస్తారు. ప్రచారానికి అవసరమైన ఏర్పాట్ల దగ్గర నుంచి ప్రతి చిన్న అంశాన్ని ముఖ్యంగా భావించి అభ్యర్థి విజయానికి కృషి చేస్తున్నారు. అభ్యర్థుల గెలుపులో కార్యకర్తలతే ప్రధాన భూమిక. నాయకుడు గెలిచినప్పుడు సంబరాలు చేసుకోవటంతో పాటు, ఓడిపోతే ఓదార్చే పనిని కూడా వారే చేపడతారు.

గ్రామాల్లో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-వేపాడ

మండలంలోని బక్కునాయుడుపేట, రాయుడుపేట గ్రామాల్లో టిడిపి అభ్యర్థులకు మద్దతుగా ఆ పార్టీ మహిళా నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి టిడిపి సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మడి భారతి, ఎస్‌టి సెల్ నాయకులు దాసరి లక్ష్మి, మహిళా సంఘాల అవేర్‌నెస్ కమిటీ చైర్‌పర్సన్ గొంప తులసి, కోళ్ల ఉష్మశ్రీ, జి.సుదానాయుడు, తదితరులు పాల్గొన్నారు.


ఇంటింటికి ప్రచారం చేస్తున్న టిడిపి మహిళా నాయకులు


ఎన్నికల ప్రచారం చేస్తున్న మాజీమంత్రి సుజయకృష్ణ, అభ్యర్థి బేబినాయన

వైసిపి పూర్తిగా విఫలం

మాజీ మంత్రి సుజయకృష్ణ

ప్రజాశక్తి-బొబ్బిలి

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీమంత్రి సుజయకృష్ణ రంగారావు, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన అన్నారు. పట్టణంలోని 17వ వార్డులో బుధవారం వారు ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపిస్తే అభివృద్ధి చేస్తామన్నారు. పట్టణంలో మౌలిక సౌకర్యాలు కల్పనకు బేబినాయనను గెలిపించాలని సుజయకృష్ణ కోరారు. ప్రచారంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గెంబలి శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు రాంబార్కి శరత్, కౌన్సిలర్ బి.శ్రీదేవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి
www.prajasakti.com
విజయనగరం-మన్యం
గురువారం
2 మే 2024

ఓటు వేసేటప్పుడు సెల్ఫీ తీస్తే కటకటాలే

పోలింగ్ కేంద్రంలో సెల్‌ఫోన్ నిషేధం



ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

ఇది సెల్ఫీల కాలం... కాదేదీ సెల్ఫీలకు అనర్హం అన్నట్టు కొంతమంది యువత ఇష్టం వచ్చినట్లు సమయం, సందర్భం పాటించకుండా సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఓటు వేసే సమయంలో సరదా పడి సెల్ఫీ తీశారో ఇక అంతే సంగతులు. మీ ఓటు రద్దు కావడమే కాదు ... జైలుకు కూడా వెళ్లాల్సి ఉంటుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్ కేంద్రానికి సెల్ ఫోన్ తీసుకువెళ్లడం నేరం. పోలింగ్ కేంద్రంలో ఫోటోలు వీడియోలు తీయడం నిషేధం. ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు, భద్రతల దృష్ట్యా ఎన్నికల కమిషన్ ఈ నిబంధనలను కఠిన తరం చేసింది. యువతకు సెల్ఫీల పిచ్చి ఎంతగా ముదిరిందో చెప్పడానికి తార్కాణం ఈ ఘటన. ఓటు వేసేటప్పుడు గోప్యత పాటించాలని ఎన్నికల నీయమావళి చెబుతోంది.



తోటపల్లి, రామతీర్థసాగర్‌పై నిర్లక్ష్యం

- అరకొరగా నిధులు కేటాయించిన వైసిపి, టిడిపి ప్రభుత్వాలు
- నేటికీ పెండింగ్‌లోనే పనులు

ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గరపడుతుండడంతో జిల్లాను ప్రభావితం చేసే, వ్యవసాయం, సాగునీటిరంగాలను తామే ఉద్ధరించామంటూ టిడిపి, వైసిపి నేతలు ఎవరికివారే గొప్పలు చెప్పకుంటున్నారు. వాస్తవాలను గమనిస్తే ఈ రెండు ప్రభుత్వాల కన్నా కాంగ్రెస్సే నయం. ముఖ్యంగా జిల్లాలో అత్యంత కీలకంగావున్న తోటపల్లి, రామతీర్థసాగర్ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసిందీ, వాటికి అత్యధిక నిధులు కేటాయించిందీ 2004 నుంచి 2014 వరకు అధికారంలోవున్న కాంగ్రెస్ పార్టీయే. ఆ తరువాత 2014 నుంచి 2019 వరకు అధికారంలోవున్న టిడిపి నిధుల కేటాయింపులో రెండో స్థానంలోనే ఉండిపోయింది. గడిచిన ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం మాత్రం నిధుల కేటాయింపును నామమాత్రంగానే చేసింది. దీంతో, ఆయుకట్టుదారులకు రెండు దశాబ్దాలుగా సాగునీటికోసం ఎదురు చూపులు తప్పలేదు. నిర్వాసితులకూ పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదు. ప్రస్తుత అధికార ప్రతిపక్ష పార్టీలు సాగునీటి ప్రాజెక్టులను కేవలం ఎన్నికల హామీలుగా ఉపయోగించుకోవడం తప్ప చిత్తశుద్ధి ప్రదర్శించకపోవడంతో తోటపల్లి లక్ష్యానికి అనుగుణంగా నీరు అందించలేకపోతోంది. రామతీర్థసాగర్ పనులు నేటికీ పూర్తికాలేదు.

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

64 వేల ఎకరాల పాత ఆయుకట్టును స్థిరీకరిస్తూనే కుడికాలువ ద్వారా అదనంగా 1,31,221 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో రూ.450కోట్ల అంచనా వ్యయంతో తోటపల్లి సాగునీటి ప్రాజెక్టును 2004లో చేపట్టారు. ఇప్పటి వరకు రూ.940.12కోట్లు ఖర్చుచేయగా, 2004 నుంచి 2014వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రమే అత్యధికంగా రూ.582.21కోట్లు ఖర్చుచేశాయి. 2014-19లో అప్పటి టిడిపి ప్రభుత్వం రూ.285.47కోట్లు వెచ్చించగా, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి మరింత తక్కువగా కేవలం రూ.72కోట్లు మాత్రమే ఖర్చుచేసింది. ఇలా నిధుల తగ్గింపులో పోటాపోటీగా వ్యవహరించిన టిడిపి, వైసిపి ప్రభుత్వాలు తోటపల్లి తామంటే తామే నిర్మించామంటూ గొప్పలు చెప్పుకుంటున్నాయి. సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం వల్ల పనులు పెండింగ్‌లో పడిపోయాయి. దీంతో, ఏటేటా అంచనా వ్యయం పెరిగిపోయింది. ఇటీవల వచ్చిన చంద్రబాబు తన వల్లే ఈ ప్రాజెక్టు ఇంత వరకు వచ్చిందని గొప్పలు చెప్పుకోగా, లేదు లేదు వైసిపియే మొత్తం పూర్తిచేసిందన్నట్టుగా ఆ పార్టీ నాయకులు బుకాయిస్తున్నారు. ఇలా ఏటా తగినంతగా విడుదల చేయకపోవడం వల్ల తరచూ కాంట్రాక్టర్ పనులు నిలిపివేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇంకా కాలువపై అనేక చోట్ల స్ట్రక్చర్లు, పిల్లకాలవల నిర్మాణాలు, భూసేకరణ, నిర్వాసితులకు పునరావాస చర్యలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి.

24వేల ఎకరాలకు సాగునీరు, విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్‌కు తాగునీటి సదుపాయం కల్పించే లక్ష్యంతో 2005లో తలపెట్టిన తారకరామతీర్థసాగర్ ప్రాజెక్టుకు కూడా వైసిపి ఉదారంగా నిధులు కేటాయించలేదు. ఇప్పటి వరకు 310.08కోట్లు ఖర్చుచేయగా వైసిపి ప్రభుత్వం కేవలం రూ.86.2కోట్లు మాత్రమే ఇచ్చింది. 2014 నుంచి 2019 వరకు అధికారంలోవున్న టిడిపి ప్రభుత్వం మాత్రం కాస్త ఉదారంగానే రూ.103.58కోట్లు ఇచ్చింది. అంతకు ముందు 2004-2009లో 57.85కోట్లు, 2009-2014లో రూ.62.45కోట్లు చొప్పున ఆ పదేళ్లలోని వైఎస్ఆర్, రోశయ్య, కిరణ్ కుమారెడ్డి నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాలే విడుదల చేశాయి. తారకరామతీర్థసాగర్ జలాశయం, కాలువల నిర్మాణ పనులకు గడిచిన నాలుగేళ్లలో రూ.356.68కోట్లు కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం, ఆచరణలో రూ.143.52కోట్లతో సరిపెట్టింది. ఈనేపథ్యంలో సాగునీటి ప్రాజెక్టులపై టిడిపికి ముఖ్యంగా వైసిపికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో వేరేగా అర్థం చేసుకోవచ్చు.

సాలూరు పీఠం ఎవరికి దక్కేనో?

- సంక్షేమ పథకాలపై రాజన్నదొర.. సానుభూతిపై సంధ్యారాణి ఆశలు
- ఇండియా వేదిక మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థి

ప్రజాశక్తి-సాలూరు

సాలూరు నియోజకవర్గంలో ఏడుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. అయినప్పటికీ టిడిపి అభ్యర్థి సంధ్యారాణి, వైసిపి అభ్యర్థి రాజన్నదొర మధ్యనే ప్రధాన పోటీ కనిపిస్తోంది. ఇద్దరూ పాతకాపులే. 2009లో తొలిసారి ఇద్దరి మధ్య పోటీ జరిగింది. నాటికి కాంగ్రెస్ పార్టీ లోనే రాజన్నదొర, సంధ్యారాణి వుండేవారు. ఇద్దరూ కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నం చేశారు. అయితే ఆ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా రాజన్నదొర పేరు ఖరారు కావడంతో సంధ్యారాణి ఆఖరి నిమిషంలో టిడిపి లో చేరారు. టిడిపి అభ్యర్థిగా డాక్టర్ డివిజి శంకరరావు పేరును ఖరారు చేసిన తర్వాత ఆ పార్టీ అధిష్టానం సంధ్యారాణి పేరును తెరపైకి తెచ్చింది.డాక్టర్ డివిజి శంకరరావుకు ఇచ్చిన బి ఫారం తీసుకుని సంధ్యారాణికి సీటు ఖరారు చేశారు. అలా తొలిసారి ఎమ్మెల్యే అభ్యర్థులు గా 2009లోనే సంధ్యారాణి, రాజన్నదొర తలపడ్డారు. ఆ ఎన్నికల్లో సంధ్యారాణి ఓడిపోయారు. మళ్ళీ 15 సంవత్సరాల తరువాత ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఇప్పుడు పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మువ్వల పుష్పారావు, బిఎస్‌పి అభ్యర్థిగా మువ్వల జ్ఞాన ప్రకాశం, సమాజ్ వాదీ పార్టీ అభ్యర్థిగా పూసూరు సాయి బరిలో వున్నారు. మిగతా వారంతా స్వతంత్రులే. బరిలో ఎంతమంది వున్నా ప్రధాన పోటీ సంధ్యారాణి, రాజన్నదొర మధ్యనే వుంటుందనేది స్పష్టం గా కనిపిస్తోంది.


సానుభూతి చూపేనా?

రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా పోటీచేసి ఓడిపోయిన గుమ్మిడి సంధ్యారాణికి ఈసారి ఎన్నికల్లో సానుభూతి పవనాలు వీస్తాయనే ప్రచారం జరుగుతోంది. టిడిపిలో గ్రూపు రాజకీయాలు బలంగా వున్నప్పటికీ ఆమె సానుభూతి పవనాలు కూడగట్టుకునే వ్యూహంతో ముందుకెళ్తున్నారు. ప్రచారంలో భాగంగా ఓటర్ల సానుభూతి పొందడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మూడుసార్లు ఓడిపోయానని, ఆర్థికంగా నష్టపోయానని చెపుతూ ఈసారి ఎన్నికల్లో తనను గెలిపించాలని ఆమె కోరుతున్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం హయాంలో ఏమి అభివృద్ధి జరిగిందనేది ఆమె చెప్పడం లేదు. కానీ వైసిపి ప్రభుత్వం హయాంలో ఏమీ అభివృద్ధి జరగలేదని, ఎమ్మెల్యే గా రాజన్నదొర ఏమీ చేయలేదని చెబుతున్నారు. వైసిపి ప్రభుత్వం పై వ్యతిరేకత, సిటింగ్ ఎమ్మెల్యే రాజన్నదొర పై అసంతప్తి తనకు లాభిస్తాయనే అంచనాలతో ఆమె ఉన్నారు.


పీడిక రాజన్నదొర వైసిపి


గుమ్మడి సంధ్యారాణి టిడిపి


మువ్వల పుష్పారావు కాంగ్రెస్



అభివృద్ధి మంత్రం

గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా, ఇప్పుడు వైసిపి ఎమ్మెల్యే గా మంత్రిగా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపైనే వైసిపి అభ్యర్థి రాజన్నదొర ఆశలు పెట్టుకున్నారు. 17 సంవత్సరాలు ఎమ్మెల్యేగా తాను ఎక్కడ ఏ అభివృద్ధి పనులు చేశారో చెబుతున్నారు. ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో పేదలకు అందజేసిన సంక్షేమ పథకాల లబ్ధి గురించి వివరిస్తున్నారు. నియోజకవర్గంలో అనేక గిరిజన గ్రామాలకు రహదారులు ,వంతెనలు నిర్మించడంలో రాజన్నదొర కీలకపాత్ర పోషించారు. నిజమైన గిరిజనుడిగా గిరిజనులు తనవైపు వుంటారనే నమ్మకం తో ఆయన వున్నారు. సుదీర్ఘ కాలం ఎమ్మెల్యే గా చేయడం వల్ల ఆయన పై కొంత వ్యతిరేకత కూడా కనిపిస్తోంది. దానిని అధిగమించి మరోసారి విజయం సాధించేందుకు కృషి చేస్తున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మువ్వల పుష్పారావుకు ఇండియా వేదికలో భాగస్వాములలుగా ఉన్న సిపిఎం, సిపిఐ, ఆప్, తదితర పార్టీలు మద్దతు తెలుపుతున్నాయి. గిరిజన ప్రాంతంలో మైనింగ్ తవ్వకాలకు వ్యతిరేకంగా, అటవీ హక్కుల చట్టం అమలుకు, భూ అక్రమాలపై సిపిఎం పెద్దఎత్తున పోరాటాలు చేసింది. వీటితో పాటు కేంద్రంలోని ఎన్‌డిఎ కూటమిపై ఉన్న వ్యతిరేకత తనకు లాభిస్తుందని పుష్పారావు భావిస్తున్నారు. ఈనేపథ్యంలో గెలుపు ఎవరిదో వేచి చూడాల్సిందే.

ఒకే మండలం నుంచి నలుగురు అభ్యర్థులు

కురుపాం నియోజకవర్గంలో ఏడుగురు అభ్యర్థులు ఎమ్మెల్యే పదవికి పోటీలో నిలవగా అందులో నలుగురు అభ్యర్థులు గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన వారే కావడం విశేషం. టిడిపి నుంచి తోయక జగదీశ్వరి, సిపిఎం అభ్యర్థిగా మండంగి రమణ, బహుజన సమాజ్ పార్టీ నుంచి తాడంగి మిన్నారావు, స్వతంత్ర అభ్యర్థిగా తాడంగి శ్రీహరిరావు బరిలో ఉన్నారు. గతంలో ఒకే మండలం నుంచి ఇద్దరు వ్యక్తులు పోటీలో ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య నాలుగుకు పెరిగింది.

- ప్రజాశక్తి, గుమ్మలక్ష్మీపురం


ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి గేదెల తిరుపతి

గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారం

ప్రజాశక్తి-కొత్తవలస

మండలంలోని చింతలపాలెం, సీరంశెట్టివానిపాలెం, కొత్తవలస గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గేదెల తిరుపతి ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మీ భవిష్యత్తు బంగారు బాటకు ఓటు వేసినట్టేనని తిరుపతి తెలిపారు. వైసిపి, టిడిపి, జనసేన పార్టీల మాటలు నమ్మవద్దని కోరారు.


గొట్లాంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్

చంద్రబాబును సిఎంను చేయాలి

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి-బొండపల్లి

రాష్ట్రంలో అరాచక పాలన నుంచి విముక్తి చేయడానికి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. బుధవారం మండలంలోని గొట్లాం గ్రామంలో ఉపాధి హామీ వేతనదారులతో ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాల అమలు ద్వారా బడుగు బలహీన వర్గాలకు ఆర్థికంగా మేలు జరుగుతుందని తెలిపారు. వేంద్రాం గ్రామంలో శ్రీనివాస్ సతీమణి లక్ష్మి సింధు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కోరాడ కృష్ణ, మాజీ జెడ్‌పిటిసి సభ్యులు బండారు బాలాజీ, మాజీ వైస్ ఎంపిపి బొడ్డు రాము, ఎం.కొత్తవలస సర్పంచ్ కర్రోతు శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి సభ్యులు పట్నాన శ్రీనువాస రావు పాల్గొన్నారు.

రెండోవిడత ర్యాండమైజేషన్ పూర్తి

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఇవిఎం)ల వినియోగానికి రెండో దశ రేండమైజేషన్ ప్రక్రియను బుధవారం పూర్తి చేశారు. అరకు పార్లమెంట్ (ఎస్‌టి) స్థానానికి పోటీలో నిలిచిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో జరిగింది. ఈ ప్రక్రియను పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు ప్రమోద్ కుమార్ మెహర్ద పర్యవేక్షించగా, కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రేండమెజేశన్ కార్యక్రమం చేపట్టారు. రేండమైజేశన్ విధానాన్ని కలెక్టర్ వివరించారు. రేండమైజేషన్ ద్వారా ఏఏ ఇవిఎంలు ఏఏ నియోజకవర్గానికి వినియోగించనున్నారో వివరించారు. ఇవిఎంలు కేటాయించిన వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందిం చారు. కార్యక్రమంలో జెసి ఎస్ఎస్ శోబిక, ఇన్ ఛార్జ్ డిఆర్ఒ జి.కేశవ నాయుడు, ఎస్‌డిసి ఆర్‌వి సూర్య నారాయణ, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

కురుపాం: నియోజక వర్గంలో ఇవిఎం రేండమైజేషన్ పూర్తి చేశారు. పోటీలో ఉన్న అభ్యర్థుల ఏజెంట్లు ఆధ్వర్యాన పార్లమెంటు, శాసన సభ నియోజక వర్గాలకు సంబంధించిన ఇవిఎం రెండో విడత రేండమైజేషన్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రిటర్నింగ్ అధికారి వివి రమణ అద్యక్షతన చేశారు.

పాలకొండ : నియోజక వర్గానికి సంబంధించిన ఇవిఎం యంత్రాల రేండమైజేషన్ ప్రక్రియను రిటర్నింగ్ అధికారి శుభం బన్సల్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో చేపట్టారు. ఈ సందర్భంగా ఇవిఎం, వివి ప్యాడ్, కంట్రోల్ యూనిట్లను రేండమైజేషన్ పద్ధతిలో పెట్టారు. అలాగే 2, 3 తేదీల్లో ఇవిఎంల కమీషనింగ్ ప్రక్రియ చేపడతామన్నారు. కార్యక్రమంలో తహాశీల్దార్లు వరహాలు, ఉమామహేశ్వరరావు ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రేండమై జేషన్ ప్రక్రియను సాధారణ పరిశీలకులు ప్రమోద్ కుమార్ మెహర్ద పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. రేండమైజేషన్ ప్రక్రియలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆర్వోకు సూచించారు.

సాలూరు: ఇవిఎం పార్లమెంటుకు సంబంధించిన రెండో రేండమైజేషన్ బుధవారం పూర్తి చేశారు. పోటీలో ఉన్న అభ్యర్థులు, ఏజెంట్ల ఆధ్వర్యంలో ఇవిఎం రెండో విడత రేండమైజేషన్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిటర్నింగ్ అధికారి సి.విష్ణు చరణ్ అధ్యక్షతన చేశారు. అనంతరం పిఒ, ఎపిఒల శిక్షణా తరగతులను తనిఖీ చేశారు.

3న శ్రీరామ్మూర్తి వర్ధంతి సభ

ప్రజాశక్తి - సీతానగరం

ఈనెల 3న మండలంలోని రెడ్డివానివలసలో రెడ్డి శ్రీరామ్మూర్తి వర్ధంతి సభ జరుగుతుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి లక్ష్మునాయుడు, మండల కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు తెలిపారు. ఈ వర్ధంతి సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరవుతారని తెలిపారు. ఈ సభను ప్రజలు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సిఆర్‌టిలను కొనసాగించాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

స్థానిక ఐటిడిఎ పరిధిలో పని చేస్తున్న 181 మంది సిఆర్‌టిలను కోర్టు తీర్పు వచ్చే వరకు కొనసాగించాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ఐటిడిఎల్లో సిఆర్‌టి పోస్టులకు ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన డిఎస్‌సిలో కలుపుతూ నోటిఫికేషన్ ఇచ్చారని, ఆ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సిఆర్‌టిలను డీఎస్సీలో కలపకూడదని హైకోర్టుకు వెళ్లగా, కోర్టు ఈ ఉత్తర్వులను ఇచ్చిందని ప్రకటనలో తెలిపారు. సిఆర్‌టిలకు సంబంధించిన ఉద్యోగాలను ఎట్టి పరిస్థితుల్లోనూ డీఎస్సీల్లో కలపకూడదని యుటిఎఫ్ ఎప్పటిలాగానే డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు.

నేడు పాలకొండలో పవన్ ప్రచారం

ప్రజాశక్తి - పాలకొండ

జనసేన అధినేత పవణ్‌కల్యాణ్ పాలకొండ పట్టణంలో గురువారం ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారని జనసేన ఉత్తరాంధ్ర ప్రచార ఇన్-ఛార్జ్ దానేటి శ్రీధర్ తెలిపారు. బుధవారం స్థానిక జనసేన కార్యక్రమంలో విలేకరులతో మాట్లాడుతూ ముందుగా మధ్యాహ్నం 3గంటలకు వీరఘట్టం రోడ్డులో ఇపిరాజపేట జంక్షన్ నుంచి వాహనంలో ర్యాలీగా వడమ సెంటర్ చేరుకుని, అక్కడ ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారని అన్నారు. పాలకొండ సీటును గెలిపిస్తే పవన్ కల్యాణ్ ఈ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తారని అన్నారు. ఈనియోజకవర్గం పూర్తిగా వెనుకబడి ఉందని, విద్య, వైద్య రంగంలో పూర్తిగా అధ్వానంగా ఉందన్నారు. కూటమి అధికారంలోకి ఈ ప్రాంతంతో పాటు, ఈ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఆయనతో పాటు జనసేన అభ్యర్థి జయకృష్ణ, పొదిలాపు కృష్ణమూర్తి, గంటా సంతోష్ కుమార్, గర్భాన సత్తిబాబు ఉన్నారు.

ఒక్క అవకాశమివ్వండి : గుమ్మిడి

ప్రజాశక్తి - సాలూరురూరల్

సాలూరుకు ఎమ్మెల్యేలుగా చాలామందికి చాలా సార్లు అవకాశం ఇచ్చారని, ఇప్పుడు మీ ఆడబిడ్డకు ఒక్క అవకాశం ఇవ్వండి అని అప్పుడు ఈ నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని టిడిపి అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మండలంలోని కురికుట్టి, సారిక, తోణాంపంచాయతీల పరిధిలో మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేశ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మండల టిడిపి నాయకులు డొంక అన్నపూర్ణ, తాడుతురి తిరుపతిరావు, బూస తవుడు, దొర లక్ష్మణ, కోట లక్ష్మణ, వెంకట రమణ, నరసింహ రాజు,అనురాధ యుగంధర్ పాల్గొన్నారు.


జి.శివడలో టిడిపి ఎన్నికల ప్రచారం

కురుపాం : మండలంలోని జి.శివడ పంచాయతీలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి టి.జగదీశ్వరీ గెలుపు కోసం టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేసి తమ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కోలా రంజిత్ కుమార్,కె. వి. కొండయ్య , ఎన్. వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు రహదారికి మోక్షం

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలంలోని చిట్టిపూడివలస రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. గత నెల 15న స్థానిక ఎమ్మెల్యే వి.కళావతి భూమి పూజ చేపట్టారు. అదేవిధంగా ఈ గ్రామానికి చెందిన కొంతమంది పెద్దలు అదేరోజు భూమి పూజ నిర్వహించారు. 1.75 కిలోమీటర్ల పరిధిలో గల ఈ రోడ్డు రూ.కోటీ 20 లక్షలతో ఉపాధి హామీ చట్టం ద్వారా సీఎస్పీ రహదారి నుండి చిట్టిపూడివలస వరకు బిటి రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు సీతంపేట ఐటిడిఎ జెఇ నాగభూషణ్ తెలిపారు. ఇప్పటికే రహదారికి ఇరువైపులా బెర్మల్ ఏర్పాటు చేయడంతో పాటు రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు కూడా తొలగించి రహదారిని చదును చేస్తున్నారు



పూర్తయిన రోడ్డు పక్కన వేస్తున్న బెర్ములు



విజేతలను అభినందిస్తున్న కాలేజీ యాజమాన్యం

సెంచూరియన్ క్రీడాకారులకు ప్రసంశలు

ప్రజాశక్తి - నెల్లిమర్ల

గత నాలుగేళ్లుగా జాతీయస్థాయి క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సెంచూరియన్ విశ్వవిద్యాలయం చివరి సంవత్సరం విద్యార్థులకు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి కండువాలతో సత్కరించారు. బుధవారం క్రీడాకారుల చివరి విద్యా సంవత్సరం సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం వల్ల ఒత్తిడికి గురికాకుండా ఉంటారన్నారు. క్రీడాకారులు పట్టుదలతో ముందుకు సాగినపుడే పతకాలు సొంతం చేసుకోగలుగుతారన్నారు. మీ స్నేహితులు కూడా క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహించాలని క్రీడాకారులను కోరారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ క్రీడాకారులు సానుకూల దృక్పథం కలిగి ఉంటారని వివరించారు. డిప్యూటీ రిజిస్ట్రార్, స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ మాట్లాడుతూ క్రీడాకారులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు విశ్వవిద్యాలయంలో ఉన్నాయన్నారు. స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ నారాయణ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా వివిధ క్రీడా పోటీల్లో మంచి ప్రతిభ కనబరచిన క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని మరి కొంత మంది ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డీన్ డాక్టర్ సన్నీడయోల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - గుర్ల

మండలంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం చలి వేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



డాక్టరేట్ పట్టా చూపుతున్న శ్రీలక్ష్మి

శ్రీలక్ష్మికి డాక్టరేట్

శృంగవరపుకోట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు లెక్చరర్ రేచర్ల శ్రీలక్ష్మికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అందజేసింది. ఈ సందర్భంగా కళాశాలలో బుధవారం అభినందన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ప్రిన్సిపల్ సిహెచ్ కేశవరావు మాట్లాడుతూ శ్రీలక్ష్మిని అభినందించారు. ఐక్యుఎసి కోఆర్డినేటర్ వి.సుధీర్ మాట్లాడుతూ శ్రీకృష్ణ భారతం కావ్యతత్త్వ వివేచన అనే అంశంపై ప్రొఫెసర్ వెలుదండ నిత్యానందరావు పర్యవేక్షణలో శ్రీలక్ష్మి పిహెచ్‌డి చేశారని తెలిపారు. కళాశాల లైబ్రేరియన్ స్వామి నాయుడు, అధ్యాపకులు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఈరన్న, ఎన్ఎస్ఎస్ పిఒ షేక్ వలీఖాన్, పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎన్నికల పరిశీలకులు

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అల్లూరి సీతారామరాజు జిల్లాకు ఎన్నికల కమిషన్ నియమించిన అరకు పార్లమెంట్ నియోజక వర్గ సాధారణ పరిశీలకులు కె.వివేకానందన్ బుధవారం పార్వతీపురం విచ్చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ నిశాంత్‌కుమార్‌తో ఎన్నికల ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాలో నామినేషన్ల ప్రక్రియ పూర్తి, ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు వివరాలను కలెక్టర్ తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రెండవ దశ ఇవిఎంల రేండమైజేషన్ ప్రక్రియ పూర్తి, ఉద్యాన కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఏర్పాట్లు, తదితర అంశాలపై పరిశీలకులకు వివరించారు.

సంక్షేమానికి మేనిఫెస్టో దోహదం

ప్రజాశక్తి- చీపురుపల్లి

ఎన్‌డిఎ కూటమి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో ప్రజలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తోందని టిడిపి విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లిలో తన ఇంటి వద్ద బుధవారం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ మహిళలు, యువత, రైతులు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఉమ్మడి మేనిఫెస్టో దోహదపడుతుందన్నారు. మేనిఫెస్టో అన్ని వర్గాలకూ ఆమోదయోగ్యంగా, హర్షించేలా ఉందంటూ హర్షం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి విధ్వంస పాలనలో దెబ్బతిన్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు తెదేపా నేత చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి గొప్ప మేనిఫెస్టోని విడుదల చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముల్లు రమణ, రెడ్డి లక్ష్మణ రావు, దాసరి శివ ప్రసాద్, రేగిడి వాసు, మొండి దివాకర్, మజ్జి సూర్యనారాయణ, బూడి శ్రీను, జనసేన నాయకులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా వ్యవహరించాలి

ప్రజాశక్తి - నెల్లిమర్ల

ఎన్నికల్లో పిఒ, ఎపిఒలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆర్ఒ ఎం.నూక రాజు సూచించారు. బుధవారం నియోజకవర్గ స్థాయిలో పిఒ, ఎపిఒలకు స్థానిక సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఒ నూకరాజు, ఎఆర్ఒ ధర్మ రాజు మాట్లాడుతూ ఎన్నికల్లో పిఒ, ఒపిఒలు అప్రమత్తంగా వ్యవహరించి పోలింగ్ సజావుగా జరిగేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఈవిఎం, వివి ప్యాడ్‌లు తనిఖీ చేసి వినియోగించాలన్నారు. ఓటర్లు జాబితా ఒకటికి రెండసార్లు తనిఖీలు చేసి ఓటు వెయ్యడానికి అనుమతించాలని సూచించారు. పోలింగ్ అధికార్లు నిర్లక్ష్యంగా ఉండరాదని ఈవిఎంలో ఇబ్బందులు వస్తే వెంటనే సంబంధిత అధికారికి తెలియపర్చి సమస్య పరిష్కారించాలని తెలిపారు. పోలింగ్ రోజున ఎటువంటి ఘర్షణలు, అల్లర్లు జరగకుండా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు తప్పని సరిగా కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిటి వివిఎస్ఎన్ మూర్తి, శిక్షకులు సి హెచ్ ఆనంద్ మూర్తి, పి.త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

మాది గొప్ప మేనిఫెస్టో : టిడిపి

ప్రజాశక్తి - సీతంపేట

టిడిపి కూటమి విడుదల చేసిన మేనిఫెస్టో దేశంలోనే గొప్ప మేనిఫెస్టో అని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పడాల భూదేవి అన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి కూటమి మేనిఫెస్టో గురించి మాట్లాడారు. కూటమి బుధవారం విడుదల చేసిన ఒకవైపు సంక్షేమం, రెండోవైపు అభివృద్ధి మేళవించిందని, పేదలకు రైతులకు, విద్యార్థులకు మహిళలకు పెద్దపీట వేసిందని అన్నారు. చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బి.జయలక్ష్మి, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు



టిడిపి మేనిఫెస్టోను చూపుతున్న భూదేవి

మేడే స్ఫూర్తితో మతోన్మాద శక్తులను ఓడించాలి

సిపిఎం సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం : మేడే స్ఫూర్తితో మతోన్మాద శక్తులను ఓడించాలని సిపిఎం సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బిజెపి మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని, కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చిందని, ఈ విధానాలను తిప్పుకొట్టేందుకు కార్మిక వర్గమంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాలని బిజెపికి అనుకూలంగా ఉన్న వైసిపి, టిడిపి, జనసేనను ఓడించి లౌకిక ప్రజాస్వామ్య పార్టీలను గెలిపించుకునే బాధ్యత రాష్ట్ర ప్రజానీకంపై ఉందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి లక్ష్మునాయుడు, సిఐటియు మండల కార్యదర్శి జి.వెంకటరమణ, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లాప్రధాన కార్యదర్శి జ్యోతిలక్ష్మి, శ్రామిక మహిళా సంఘం నాయకులు వి.రామలక్ష్మి మధ్యాహ్నం భోజనకార్మిక సంఘం నాయకులు వి.శాంతకుమారి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆర్.రాము, టి.రమేష్, పి.కృష్ణ, ఎస్.శంకర్రావు, గ్రీన్ అంబాసిడర్ నాయకులు గౌరి, పలువురు అంగన్వాడీలు, మధ్యాహ్నం భోజనం కార్మికులు పాల్గొన్నారు.

ఇఫ్టూ, ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో ...

పట్టణంలో ఇఫ్యూట, ఎఐకెఎంఎస్ సంఘాల ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాలు జరిగాయి. ముందుగా బెలగాం సెంటర్లో ఎఐకెఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొత్స నరసింగరావు మేడే జెండాను ఎగురవేసి, అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం బెలగాం సెంటర్ నుండి నాలుగు రోడ్ల సెంటర్ వరకు బైక్ ర్యాలీ సాగింది. తరువాత నాలుగు రోడ్ల సెంటర్లో గల కళాసీ సంఘం జెండా దిమ్మ వద్ద మేడే జెండాను వర్తక కళాసీ సంఘం అధ్యక్షులు గేదెల సర్వేశ్వరరావు ఎగురవేశారు. అనంతరం 4 రోడ్ల జంక్షన్ నుండి మెయిన్ రోడ్డు, పాత బస్టాండ్ మీదుగా కళాసి సంఘం ఆఫీస్ వరకు మేడే ప్రదర్శన జరిగింది. కళాసీ సంఘం ఆఫీసు వద్ద మేడే జెండాను సంఘం కార్యదర్శి రాగోలు సర్వేశ్వరరావు ఎగురవేశారు.

పాచిపెంట : అంతర్జాతీయ కార్మికు దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్, జూనియర్ కాలేజీ ఆవరణలో జెండా ఆవిష్కరణ జరిగింది. జూనియర్ కాలేజీ ఆవరణలో శ్రామిక మహిళా నాయకులు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పాచిపెంట ప్రాజెక్ట్ కార్యదర్శి కె.పార్వతీదేవి జెండా ఆవిష్కరించారు. ఆర్టీసీ కాంప్లెక్స్, గాంధీ బొమ్మ వద్ద జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఆటో కార్మిక సంఘంనేత చింత పోలిరాజు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు, బోను గౌరు నాయుడు, గోలి రామారావు, పలువురు అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

మక్కువ : మండల కేంద్రం రచ్చబండ వద్ద మే జెండాను సిఐటియు మండల కార్యదర్శి జి.కృష్ణ



జెండాను ఎగురవేస్తున్న కృష్ణమూర్తి

ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ వై నాయుడు ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి. ప్రభాకర, జి.దాలమ్మ, జి.పవన్‌కల్యాణ్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

వీరఘట్టం: మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మే డే దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సిఐటియు నాయకులు ఎన్.ప్రసాదరావు, పి.ప్రసాదరావు జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో చిన్నతల్లి, కాంచన రాజు తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ : మండల కేంద్రంలో పలు గ్రామాల్లోనూ, మున్సిపల్ కార్యాలయం ఎదుట రైస్ మిల్లు జంక్షన్, గొట్టమంగళాపురం, తంపటాపల్లి, ఆర్‌టిసి కాంప్లెక్స్, ఆటో స్టాండ్ సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి పట్నంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు బి.అమరవేణి, కాద రాము, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎన్.హిమాప్రభ, జి.జెస్సీబాయి, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు మజ్జి వీరంనాయుడు, అర్తమూడి లక్ష్మణరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చింతల సురేష్, చింతల సంజీవి, పడాల వేణు, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గేదెలు సత్యం ఎడ్ల శ్రీనివాసరావు వివిధ ప్రజాసంఘాల నాయకులు టి శ్రీరాములు బాబాది శివ దూసి దుర్గారావు కార్తీక్ మనీ రఘు విమల శ్రీదేవి ఎస్ నారాయణరావు ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీతంపేట: మే డే సందర్భంగా స్థానిక సిఐటియు కార్యాలయంలో నాయకులు ఎం.కాంతారావు జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.భాస్కరరావు, ఎం.తిరుపతిరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను పూర్తిగా మార్చేసి పెట్టుబడి దారులకు తొత్తుగా మారిందని విమర్శించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, భాషవాలంటీర్లు పాల్గొన్నారు.

సాలూరు రూరల్ : మండలంలోని మామిడిపల్లి మూడు రోడ్ల జంక్షన్ వద్ద శ్రీముంగారమ్మ తల్లి ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే జెండాను యూనియన్ గౌరవాధ్యక్షులు ఎన్ వై నాయుడు ఆవిష్కరించారు. అనంతరం బాగువలస జంక్షన్ వద్ద జరిగిన జెండా ఆవిష్కరణను అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు గౌరీశ్వరి చేపట్టారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మర్రిశ్రీనివాస్, ముంగారమ్మ తల్లి ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జరజాపు జ్యోతీశ్వరరావు, బి.అప్పారావు, వై.అప్పలరాజు, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షులు అధ్యక్షులు శశికళ, గౌరవాధ్యక్షులు నారాయణమ్మ, నాయకులు మరియమ్మ, పుష్ప, కుమారి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రాజేశ్వరి, నాయకులు రమణమ్మ పాల్గొన్నారు.



పార్వతీపురంలో ర్యాలీ చేస్తున్న కార్మికులు

పార్వతీపురంటౌన్ : మేడే సందర్భంగా పట్టణంలో సిఐటియు ఆధ్వర్యాన పలుచోట్ల సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించి కార్మిక వర్గ పోరాటాలలో అమరులైన వారికి నివాలర్పించారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరణ చేపట్టినంతరం మెయిన్ రోడ్డు మీదుగా నాలుగురోడ్ల జంక్షన్ వరకు ప్రదర్శన చేపట్టారు. అనంతరం సిఐటియు అనుబంధ సంఘాలు ఆర్‌టిసి కళాసీ, తోపుడుబండ్లు, కురుపాం ఆటో సెక్షన్, లోకల్ సెక్షన్, రైస్ మిల్లు కళాసీ, బెలగాం సుందరయ్య భవనం వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు రెడ్డి వేణు, జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మికుల మధ్య మత ఉన్మాదపు చర్యలతో ఐక్యతను చిన్నభిన్నం చేస్తుందని, కార్మిక చట్టాలను పూర్తిగా మార్చేసి పెట్టుబడి దారులకు తొత్తుగా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపి జనసేన పార్టీలు బిజెపికి తొత్తులుగా మారడం చాలా ఆందోళన కరమని మండిపడ్డారు. కార్మిక హక్కుల చట్టాలు పకగ్బందీగా అమలు చేకూరిస్తేనే కార్మికులకు నిజమైన స్వాతంత్ర్యమని, వాటి సాధనకై కార్మికులంతా ఐక్యంగా నిలవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.భాను మూర్తి, బి.సూరిబాబు, సింహాచలం, ఎస్.చిన్నరావు, జి.కష్ణ, పి.లక్ష్మణరావు, ఆర్. శ్రీదేవి, కెడి నాయుడు, జి.తులసి, ఎం.శివాని, గౌరమ్మ, ఎన్.శంకరరావు, సింహాచలం, ఎన్.మలేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



పాలకొండలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు రమణారావు



కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న అజశర్మ

దోపిడీ శక్తులపై ఐక్య పోరాటాలు చేయాలి : అజశర్మ

సాలూరు : దేశంలో దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అజశర్మ పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా అజశర్మ మాట్లాడారు. మేడే జెండా ఆవిష్కరణ అనంతరం సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శంకరరావు అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడారు. అంతకుముందు పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి 8 గంటల పనిదినాలు సాధించుకుంటే మోడీ ప్రభుత్వం దాన్ని 12 గంటల పని విధానాన్ని చట్టం చేసిందని చెప్పారు. పార్లమెంటులో ఈ చట్టానికి వైసిపి, టిడిపి మద్దతు తెలిపాయన్నారు. శ్రమ జీవుల హక్కుల పరిరక్షణకు పోరాడే పార్టీల అభ్యర్థులను చట్టసభలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్వైనాయుడు, మాజీ నాయకులు కోటేశ్వరరావు, టి.రాముడు, వెంకటరావు, శ్రీను, పోలరాజు పాల్గొన్నారు.

గరుగుబిల్లి : మేడే సందర్భంగా మండల కేంద్రంలో కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించి, కార్మిక వర్గ పోరాటాలలో అమరులైన వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లాకార్యదర్శి బివి రమణ మాట్లాడుతూ కార్మికవర్గం చైతన్యంతో మతోన్మాద బిజెపిని నిలువరించేందుకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు కె.రవీంద్ర, దాసరి వెంకట నాయుడు, కె.జగ్గారావు, రామారావు, సూర్యనారాయణ, బాబురావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

కొమరాడ: మేడే స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై కార్మికులు పోరాటానికి సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాకాడ ఇందిరా అన్నారు. మేడే సందర్భంగా కొమరాడ మండల కేంద్రంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొల్లి సాంబమూర్తి, ప్రజాసంఘాల నాయకులు చిరికి అనురాధ, ఆర్.రాజేశ్వరి, కె.దుర్గ, యమక గౌరు నాయుడు, ఆర్.శివున్నాయుడు, రంగా, వెంకటేష్, పార్వతి, పలువురు అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు, సిహెచ్‌డబ్ల్యులు, భవన నిర్మాణ కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పునశ్చరణ తరగతులు

ప్రజాశక్తి - పాలకొండ

మేలో జరగనున్న అడ్వాన్స్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షల నిమిత్తం మార్చిలో పరీక్ష తప్పిన విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పునఃశ్చరణ తరగతులు నిర్వహి స్తున్నారు. ప్రిన్సిపల్ వి.హరగోపాల్ పునఃశ్చరణ తరగతులు జరుగుతున్న తీరు దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రతి విద్యార్థి సప్లిమెంటరీ పరీక్షల్లో పాస్ అయ్యేలా అధ్యాపకులు పైల శంకరరావు, వెలమల అప్పారావు, రవికుమార్, నారాయణ రావు, గిరిబాబు తదితర అధ్యాపకులు విద్యార్థులకు దగ్గరుండి వారి సందేహాలను నివృత్తి చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, కన్స్ట్రక్షన్ టెక్నాలజీ ఒకేషనల్ గ్రూప్ ప్రాక్టికల్ పబ్లిక్ పరీక్షలు నేటి నుంచి 4వరకు జరుగుతాయని ప్రిన్సిపల్ తెలిపారు.

గ్రంథాలయంలో వేసవి శిబిరాలు

పాలకొండ : స్థానిక శాఖా గ్రంథాలయంలో ప్రతి ఏటా వేసవి శిబిరాలు బుధవారం ప్రారంభమయ్యాయి. పిల్లలకు విజ్ఞానం, వినోదానికి సంబంధించిన పుస్తకాలు, మేధస్సుకు సంబంధించిన ఆటలు ఆడిస్తున్నారు. కార్యక్రమంలో ఎక్కువ మంది పిల్లలు పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు మల్లేశ్వర రావు పిల్లలకు పుస్తకం చదవడం ద్వారా మానసిక ఆనందం, ఒత్తిడిని జయించే శక్తిని, చిన్న కథలు, పుస్తకం చదవడం ద్వారా పిల్లలకు ఆనందం కలుగుతుంది అని చెప్పారు. ఇంఛార్జి గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు సహాయకుడు ఈశ్వర్ పాల్గొన్నారు.

కౌంటింగ్ సెంటర్‌లో ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ల ఏర్పాట్లను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి అరకు పార్లమెంటు నియోజకవర్గంతో పాటు పార్వతీపురం, సాలూరు, పాలకొండ, కురుపాం నియోజకవర్గాల ఓట్ల లెక్కింపుకు ఉద్యాన కళాశాలలో ఏర్పాట్ల ను చేస్తున్నారు. స్ట్రాంగ్ రూంలను, ఓట్ల లెక్కింపు గదులను, కంట్రోల్ రూం ఏర్పాటు చేయాల్సిన వివిధ విభాగాలను పరిశీలించారు. వివిధ శాఖలకు కేటాయించిన పనుల పురోగతిని సమీక్షించారు. రెవెన్యూ, రోడ్లు భవనాలు, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ శాఖల అధికారులకు వారికి అప్పగించిన పనులను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ హాల్స్ వద్ద సి సి టివి లు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. పరిశీలనలో జెసి ఎస్ఎస్ శోబిక, కంట్రోల్ రూం ఇన్ ఛార్జ్, ఎస్‌డిసి ఆర్‌వి సూర్యనారాయణ, డిపిఒ బి.సత్యనారాయణ, ఆర్అండ్‌బి జిల్లా అధికారి ఎస్.వేణుగోపాలరావు, ఇపిడిసిఎల్ పి.త్రినాథరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న డిఎంహెచ్‌ఒ

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కె.విజయ పార్వతి కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను బుధవారం కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇప్పటి వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా విధులు నిర్వహించిన డాక్టర్ బగాది జగన్నాథ రావు మంగళవారం ఉద్యోగ విరమణ చేసిన సంగతి విదితమే. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కె.విజయ పార్వతీ సీతంపేట డిప్యూటీ డిఎంహెచ్‌ఒగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి.జగన్మోహన్, అర్‌బిఎస్‌కె ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ రఘు కుమార్, ఎఫ్‌డిపి నోడల్ అధికారి డాక్టర్ వినోద్‌ఉన్నారు.

ఎపిఒలకు శిక్షణ

ప్రజాశక్తి - సీతంపేట

పాలకొండ నియోజకవర్గంలో పోలింగ్ విధులు నిర్వహించేందుకు వేరే నియోజకవర్గాల నుంచి వచ్చిన ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు బుధవారం ఐటిడిఎ మీటింగ్ హాల్, బాలికల గురుకుల పాఠశాలలో పోలింగ్ విధులపై శిక్షణ ఇచ్చారు. వీరికి మాస్టర్ ట్రైనీలు ఇవిఎం యంత్రాల పనితీరు, మాక్ పోలింగ్ చేసే విధానం, నివేదికలు సమర్పించే వివిధ ఫారాల గురించి శిక్షణ ఇచ్చారు. ప్రిసైడింగ్ అధికారులు అడిగిన వివిధ సందేహాలను మాస్టర్ ట్రైనీలు నివృత్తి చేశారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ర్యాండమైజేషన్ ద్వారా ఇవిఎంల కేటాయింపు

ప్రజాశక్తి-విజయనగరంకోట

రెండో ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు ఇవిఎంలను కేటాయించారు. జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా, సీతారామ్ జాట్ సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి కలెక్టరేట్ ఎన్ఐసి కేంద్రంలో బుధవారం ఈ ప్రక్రియ నిర్వహించారు. కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా ఆయా నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాలకు ఇవిఎంలను ఎంపిక చేశారు. నియోజకవర్గాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల సంఖ్యకు రిజర్వు నిమిత్తం అదనంగా 20 శాతం బ్యాలెట్ యూనిట్లు, 20 శాతం కంట్రోల్ యూనిట్లు, 30 శాతం వివి ప్యాట్లను కేటాయించారు. అసెంబ్లీ ఎన్నికల కోసం రాజాం నియోజకవర్గానికి బ్యాలెట్ యూనిట్లు 340, కంట్రోల్ యూనిట్లు 340, వివి ప్యాట్‌లు 369, బొబ్బిలికి బియులు 316, సియులు 316, వివి ప్యాట్లు 343, చీపురుపల్లికి బియులు 308, సియులు 308, వివి ప్యాట్‌లు 334, గజపతినగరానికి బియులు 316, సియులు 316, వివి ప్యాట్‌లు 343, నెల్లిమర్లకు బియులు 297, సియులు 297, వివి ప్యాట్లు 322, విజయనగరానికి బియులు 312, సియులు 312, వివి ప్యాట్‌లు 338, శృంగవరపుకోటకు బియులు 324, సియులు 324, వివి ప్యాట్‌లు 351 కేటాయించారు. పార్లమెంటు ఎన్నికలకు కూడా దాదాపు ఇంతే సంఖ్యలో బియు, సియు, వివి ప్యాట్‌లు కేటాయించగా, విశాఖ పార్లమెంటు స్థానం పరిధిలో ఉన్న శృంగవరపుకోట అసెంబ్లీ నియోజకవర్గంలో మాత్రం, అక్కడ ఎంపి కి పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండటంతో 972 బ్యాలెట్ యూనిట్లను కేటాయించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఒ ఎస్‌డి అనిత, ఇవిఎంల నోడల్ అధికారి బి.ఉమాశంకర్, రిటర్నింగ్ అధికారులు, పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు బాలకృష్ణ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-విజయనగరం కోట

సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూర్తి బాలకృష్ణ గురువారం విజయనగరం జిల్లాలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. సాయంత్రం 4గంటలకు చీపురుపల్లి, 6గంటలకు విజయనగరం గంటస్తంభం వద్ద జరిగే సభలో పాల్గొంటారు. చీపురుపల్లి అభ్యర్థి కిమిడి కళా వెంకటరావు, విజయనగరం టిడిపి అభ్యర్థి పి.అదితివిజయలక్ష్మి గజపతిరాజుకు మద్దతుగా ప్రచారం చేయనున్నారు. చీపురుపల్లిలో సభ ముగించుకుని కొత్తపేట నీళ్ల ట్యాంక్, అంబటిసత్రం జంక్షన్, మూడు లాంతర్లు జంక్షన్ మీదుగా గంటస్తంభం జంక్షన్‌కు చేరుకొని అక్కడ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు తెలిపారు.

సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు అభినందన

ప్రజాశక్తి-విజయనగరం

విజయనగరం ప్రభుత్వ వైద్యకళాశాల సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శంబంగి అప్పలనాయుడును రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ డాక్టర్ డి వి జి శంకరరావు ఆయన ఛాంబర్ లో కలిసి అభినందించారు. వెనుక బడిన ప్రాంతమైన ఈ జిల్లాకు, మన్యం జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాల సేవలు అత్యంత విలువైనవని, 24 గంటలూ నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందించేలా వ్యక్తిగత శ్రద్ధ చూపాలని కోరారు. ప్రస్తుతం ఆసుపత్రిలో సేవలు పొందుతున్న గిరిజన రోగుల సంఖ్య, వివరాలపై ఆరా తీశారు. వారి సౌలభ్యం కోసం ఆసుపత్రిలో ట్రైబల్ సెల్ ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

15 నుంచి వేసవి క్రీడాశిక్షణ శిబిరాలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో , విజయనగరం జిల్లాలోని వివిధ కేంద్రాలలో ఈనెల 15నుంచివేసవి క్రీడాశిబిరాలు ప్రారంభమవుతాయని డిఎస్‌ఒ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. 8 నుండి 14 సంవత్సరాల వయసు ఉన్న వారికి మే 1 నుంచి 31 జరగవలసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలను ఈనెల 15కు వాయిదా వేసినట్లు తెలిపారు.



రక్తదానం చేస్తున్న విద్యుత్తు ఉద్యోగులు

విద్యుత్తు ఉద్యోగుల రక్తదానం


ప్రజాశక్తి-విజయనగరం టౌన్

మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు 1104 యూనియన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక దాసన్నపేట విద్యుత్ భవనంలో బుధవారం నిర్వహించారు. ఎపి ఇపిడిసిఎల్ ఇఇ పూడి హరి దీన్ని ప్రారంబించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్మిక దినోత్సవం అంటే కష్టపడే పనిచేసే వారి ఐక్యతను చాటిచెప్పే దినోత్సవం అన్నారు. అదే సామాజిక స్ఫూర్తితో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి అనారోగ్యం భారిన పడిన వారికి రక్తం అందించాలని తీసుకున్న నిర్ణయాన్ని ఆయన అభినందించారు. అనంతరం 50కి పైగా విద్యుత్ ఉద్యోగుల రక్తదానం చేశారు. కార్యక్రమంలో రూరల్ ఇఇ జి.సురేష్ బాబు, 1104 యూనియన్ కార్యదర్శి ఎస్.లక్ష్మణరావు, ఎస్‌ఎఒ రాంబాబు, డిఇ టెక్నికల్ ధర్మరాజు,డ ి.లోవరాజు, బికెవి ప్రసాదరావు, జి.అప్పలసూరి, నిర్మలమూర్తి, సీతారామరాజు, సత్యన్నారాయణ,కిరణ్‌కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

మాతోనే అభివృద్ధి : బేబినాయన

ప్రజాశక్తి-బాడంగి

టిడిపి, జనసేన, బిజెపి కూటమి మేనిఫెస్టోతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి అభ్యర్థి బేబినాయన అన్నారు. బుధవారం మండలంలోని మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మ నాయుడుతో కలిసి పాల్తేరు, బొత్సవానివలస, భీమవరం తదితర గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా బేబినాయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళు ్లగా భావించే వ్యక్తి చంద్రబాబు అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, టిడిపి నాయకులు బొంతు త్రినాథ్,నాయకులు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న అదితి విజయలక్ష్మి

కబ్జాదారులను ఇంటికి పంపాలి

టిడిపి అభ్యర్థి అదితి విజయలక్ష్మి

ప్రజాశక్తి-విజయనగరంకోట

సెటిల్‌మెంట్లు, భూ కబ్జాలు చేసేవారిని ఇంటికి పంపించాలని టిడిపి అభ్యర్థి పి.అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. బుధవారం దాసన్నపేట, కుమ్మరి వీధి, యాతవీధి, నాగవంశం వీధులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వారితో మాట్లాడి ప్రస్తుత వైసిపి ప్రభుత్వ పాలన వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. పేద ప్రజల బతుకులను ఈ ప్రభుత్వం ఛిద్రం చేసిందన్నారు. ధరలు పెరుగుదల, పన్నుల బాదుడు, విద్యుత్ ధరల బాదుడుతో ప్రజల రాష్ట్రంలో జీవించలేని దుస్థితికి తీసుకువచ్చిందని తెలిపారు. వారి పిల్లల భవిష్యత్తును నాశనం చేసి, గంజాయికి బానిసలను చేస్తుందన్నారు. కొత్తగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి ప్రజల ఆస్తులను దోచుకోవాలనే దుర్బుద్ధితో ఈ జగన్ ప్రభుత్వం ఉందని, ఇటువంటి అరాచక ఆలోచనలున్న ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే బాధ్యత ప్రజలందరిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, కార్యాలయ కార్యదర్శి రాజేష్ బాబు రాష్ట్ర బీసీ నాయకులు వేచలపు శ్రీనివాసరావు పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, విజయనగరం మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలినాయుడు , అవనాపు విజయ్, పిల్లా విజయ్ కుమార్, గాడు అప్పారావు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచార సభలో మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ

మోసపూరిత మేనిఫెస్టోను నమ్మొద్దు

పలు గ్రామాల్లో మంత్రి బొత్స ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-గుర్ల

చంద్ర బాబునాయుడు మోసపూరిత మేనిఫెస్టోను ప్రజలు నమ్మరని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. బుధవారం మన్యపురిపేట, దమరసింగి, కెల్ల తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి రహిత పాలనతో, అభివృద్ధే ధ్యేయంగా ఐదేళ్ల అభివృద్ధికి కృషి చేశామని ఆయన అన్నారు. ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి పథం లో ముందుకు తీసుకెళుతున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. వైసిపి ప్రభుత్వంలో ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని, మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. జగన్ ఇచ్చిన మాట తప్పకుండా అమలు చేసి తీరుతారని, ప్రజలు నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధికి కేరాఫ్ వైఎస్ఆర్ పార్టీని రాష్ట్ర ప్రజలు విశ్వసిస్తు న్నారని అన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా బెల్లాన చంద్ర శేఖర్ ను గెలిపించాలని అభ్యర్థించారు. జన్మ భూమి కమిటీల పేరుతో అర్హులను వదిలేసి సొంత పార్టీ వారికే పథకాలు అందేవని అన్నారు. ఆ పార్టీ నాయకులు మీ వద్దకు వచ్చి అవి చేస్తాం..ఇవి చేస్తామంటే నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ధీర ఫౌండేషన్ అధినేత బొత్స సందీప్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడీని ఎందుకు ప్రశ్నించరు? : రాజన్నదొర

ప్రజాశక్తి - సాలూరు

భూహక్కు చట్టంపై టిడిపి సోషల్ మీడియా తప్పుడు ప్రచారంపై ఎన్నికల సంఘం క్రిమినల్ కేసులు పెట్టాలని డిప్యూటీ సిఎం పి.రాజన్నదొర డిమాండ్ చేశారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ చట్టాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన విషయం చంద్రబాబు నాయుడుకు తెలియదా అని ప్రశ్నించారు. కేంద్రం చేసిన చట్టాన్ని అమలు చేసే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. సమగ్ర భూముల సర్వే కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే ఆరువేల గ్రామాల్లో రీసర్వే జరిగిందని చెప్పారు. అనేక భూసమస్యల పరిష్కారానికి రీసర్వే దోహదపడుతుందన్నారు. సర్వే వల్ల ప్రభుత్వ, దేవాదాయ, పోరంబోకు, ప్రయివేటు భూములు ఎంతనేది స్పష్టత వస్తుందని చెప్పారు. అంతేకానీ ఈ చట్టం ద్వారా ప్రజల భూములను ఎవరూ లాక్కోరని చెప్పారు. దీనిపై టిడిపి నాయకులు ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. దీనిపై వైసిపి నాయకులు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తారని చెప్పారు. బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టంపై మోడీని ప్రశ్నించలేక చంద్రబాబు నాయుడు గ్యాంగ్ వైసిపి ప్రభుత్వంపై బురద జల్లుతోందన్నారు. ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా టిడిపి, జనసేనలను నమ్మే స్థితిలో జనం లేరని రాజన్నదొర చెప్పారు.



ప్రచారం చేస్తున్న రాజన్నదొర

25వ వార్డులో ప్రచారం

పట్టణంలోని 25వ వార్డు బంగారమ్మపేటలో డిప్యూటీ సిఎం పి.రాజన్నదొర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయన ఇంటింటికీ తిరిగి జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. మళ్లీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే పార్టీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థుందర్నీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సింగారపు ఈశ్వరరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. 21వ వార్డులో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జర్జాపు సూరిబాబు, జెసిఎస్ కన్వీనర్ గిరిరఘు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని సారిక పంచాయతీ దండిగాం, మిర్చి గుడ్డివలస గ్రామాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ రెడ్డి పద్మావతి, మండల వైసిపి నాయకులు పువ్వాడ గణేష్ ఎన్నికల ప్రచారం చేపట్టారు